



# శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక








కర్నూలు సంపుటి : 03, సంచిక : 346 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ /ఆదివారం - 23 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది: డొనాల్డ్ ట్రంప్

### సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు



2లో

- విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ
- డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక



2లో

## మాకు అంతకంటే ఎక్కువ టైమ్ ఇవ్వరు.. క్రికెట్ పై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- కుమారుడు దేవాన్ష్‌తో ప్రతి ఆదివారం క్రికెట్ ఆడతానన్న మంత్రి లోకేశ్
- విశాఖ చంద్రంపాలెం స్కూల్లో రూ. 6.48 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- కొత్తగా నిర్మించిన క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టుల ప్రారంభోత్సవం
- విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడిన మంత్రి



2లో

## వెలిగొండపై సీఎం చంద్రబాబు

- ఆగస్టు 31న ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు సీఎం వెల్లడి
- కూటమి ప్రభుత్వం 48 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు
- గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ప్రాజెక్టు ఆలస్యమైందని సీఎం చంద్రబాబు విమర్శ
- ప్రభుత్వం అందించిన పరిహారంపై నిర్వాసితుల హర్షం

అమరావతి: మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఆగస్టు 31వ తేదీన ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా

# గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారు

## మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు

- రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలి
- ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తాం
- ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?: సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ప్లంబర్లతో దిద్దించారని ఆరోపణ



అమరావతి: మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు మిగతా 2 లో

## షెహబాజ్‌కు ముప్పేట ముప్పు.. పాక్ రాజకీయాల్లో కొత్త సమరం!

షెహబాజ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పి



2లో

- పీపీపీ ప్రభుత్వ బిల్లులకు మద్దతు నిలిపివేస్తామని హెచ్చరిక
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎన్నికలపై పీపీపీ న్యాయపోరాటానికి సిద్ధం
- కొత్త రాష్ట్రాల అంశంపైనా మిత్రపక్షాల మధ్య విభేదాలు



2లో

## జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్? కేంద్రం అందుకే అనుమతి నిరాకరించిందా?

- రేవంత్ రెడ్డి అమెరికా టూర్‌కు కేంద్ర అనుమతి నిరాకరణ
- జేడీ వాన్స్, మమ్దానీలతో సమావేశానికి రేవంత్ ప్లాన్ చేసినట్లు సమాచారం
- ఆ విషయాన్ని విదేశాంగ శాఖకు వెల్లడించలేదని సమాచారం

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా

# తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం కృషి

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలి

- యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలి
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలి
- తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారు



హైదరాబాద్: తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య మిగతా 2 లో



2లో

## ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి
- హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి ఇది మరింత బలం

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో ఫలప్రదమైన సమావేశం నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ బృందం తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించింది. సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

# 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

## స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన ప్రత్యేక దృష్టి

- మంత్రులు, ఎంపీలతో జనసేన కమిటీ.. స్థానిక ఎన్నికలే లక్ష్యం
- ఎన్నికల వ్యూహాలు, మార్గదర్శకాల రూపకల్పన బాధ్యత
- కమిటీలో మంత్రి దుర్గేష్, ఎంపీ బాలశౌరికి చోటు



అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, మిగతా 2 లో



2లో

## రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై.. ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!

- లాంచ్ వెహికల్స్ తయారీ నుంచి క్రమంగా తప్పుకోనున్న ఇస్రో
- ప్రైవేట్ రంగానికి రాకెట్ల తయారీ, ఉత్పత్తి బాధ్యతలు
- ఎస్ఎస్ఎల్‌వీ టెక్నాలజీ, ఉత్పత్తి హక్కులు ఇప్పటికే హెచ్ఏఎల్‌కు బదిలీ

# ఎవరినీ వదిలిపెట్టేది లేదు

## అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తాం

- ఇక ఎవరినీ ఉపేక్షించం. ఈ భవనాలన్నీ నాలాల పక్కన ఉన్నాయి
- 50 గజాల్లోనే ఏడేసి అంతస్తులు కట్టారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలన్నీ కూలుస్తాం
- ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మాణం



హైదరాబాద్: ఎవరినీ వదిలిపెట్టేది లేదని.. అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మిగతా 2 లో

## వడ్లు బుక్కిన పందికొక్కులు... పక్కదారి పట్టిన సీఎంఆర్ ధాన్యం

...జిల్లాలో 200 కోట్లకు పైగా ధాన్యం మాయం ...

నామ మాత్రపు కేసులు ...అధికారుల తీరుపై అనుమానాలు

నిర్మల్, ఆగస్టు నిర్మల్ జిల్లాలో కోట్లాది రూపాయల సీఎంఆర్ ధాన్యాన్ని పందికొక్కులు బుక్కాయి... నాలుగేళ్లుగా ధాన్యం పక్కదారి పడుతున్న నియంత్రించాల్సిన... చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నామ మాత్రపు తనిఖీలు, కేసులతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి... 2022 లో మొదలైన ధాన్యం అక్రమ దందాను నేటికీ అధికారులు నియంత్రించలేకపోతున్నారు. తిరిగి మళ్లీ అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని అప్పగించడం పట్ల అధికారుల పని తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి... రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన ధాన్యం.. మిల్లులకు అప్పగించిన తర్వాత ఏం జరుగుతోంది... ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం రూపంలో రావాల్సి ఉ ండగా ఎందుకు రావడం లేదు అనే విషయాలపై అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ధాన్యం అక్రమ దందా జోరుగా సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2022--23 యాసంగి సీజన్ నుంచి ఇప్పటివరకు జిల్లాలో దాదాపు మూడు వందల కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు అధికారుల తనిఖీల్లో తేలినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి, మిల్లులను సీజ్ చేసినట్లు సమాచారం. రైస్ మిల్లులకు కేటాయించిన దాన్యం, తిరిగి ప్రభుత్వానికి చెల్లించిన బియ్యం, మిల్లులో ఉండాల్సిన నిలువలు తేడా రావడంతో ఈ అక్రమ వ్యవహారం వెలుగు చూసింది. అయితే జిల్లాలో కేటాయించిన ధాన్యానికి అనుగుణంగా సీఎంఆర్ బియ్యం అందకపోవడంతో భారీగా బకాయిలు పేరుకుపోయినట్లు గత నివేదికలు కూడా వెల్లడించాయి. ఇటీవల కడెం మండలంలోని ఓ రైస్ మిల్లులో తనిఖీల సందర్భంగా 2024--25 యాసంగికి సంబంధించిన సుమారు 2,684 టన్నుల ధాన్యం లెక్క తేలలేదని నివేదించబడింది. అధికారుల పాత్రపై అనుమానాలు..?ప్రభుత్వ ధాన్యం మిల్లులకు అప్పగించిన తర్వాత దాని నిల్వలు, మిల్లింగ్ పురోగతి, సీఎంఆర్ బియ్యం తిరిగి ప్రభుత్వానికి చెల్లించడం వంటి అంశాలను సంబంధిత శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉ ంటుంది. అలాంటప్పుడు భారీగా ధాన్యం పక్కదారి పట్టేంత వరకు అధికారులు ఏం చేశారు... గడువులు ముగిసినా బియ్యం చెల్లించకుండా బకాయిలు ఉన్న మిల్లులకు తిరిగి ధాన్యం కేటాయింపులు జరుగడం... స్టాక్ తనిఖీలు క్రమం తప్పకుండా జరిగాయా లేదా అనే ప్రశ్నలుతలెత్తుతున్నాయి. ఇవి కేవలం అనుమానాలేనా లేక అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం ఉందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ...తాజాగా 50 కోట్ల మిల్లుల వ్యవహారం వెలుగులోకిధాన్యం కుంభకోణం వ్యవహారం ఓపక్క రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుండగానే తాజాగా జిల్లాలో మరో 50 కోట్ల విలువైన ధాన్యం కుంభకోణం వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని సత్తనపల్లి, ముధోల్ నియోజకవర్గం లోని లోకేశ్వరం రైస్ మిల్లులో అక్రమ దందా వ్యవహారం అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంలో యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే...కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ధాన్యం అక్రమాలకు పాల్పడ్డారని తెలుస్తోంది. సుమారు 30 రైస్ మిల్లుల వరకు సీఎంఆర్ ధాన్యం అక్రమంగా అమ్ముకున్నాయి. వారిపై కేసులు నమోదు చేసి మిల్లులను సీజ్ చేసి వదిలేసారు. వారి ఆస్తుల రికవరీ, ప్రభుత్వ ఆస్తులను కాజేస్తే చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలను తీసుకోకపోవడం వల్లే మిగతా వారికి అవకాశం ఇచ్చినట్లు అయిందని పలువురు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న తప్పిదాలను భూతద్దంలో చూసే ఉ న్నతాధికారులు రైస్ మిల్లర్ల వ్యవహారంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో నేటికీ అర్థం కావడం లేదు.

## అంగన్వాడీలకు 'జ్ఞాన జ్యోతి' పై ప్రత్యేక శిక్షణ



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 22:మంత్రాలయం మండలం రామచంద్ర నగర్ ఆర్ఎన్ఎస్ ఎంపీపీ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు "జ్ఞాన జ్యోతి" కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రేవతి జోష్ణ, సూపర్వైజర్లు వీర గోవిందమ్మ, సుమిత్రమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీడీపీఓ రేవతి జోష్ణ మాట్లాడుతూ.. చిన్న పిల్లలు స్కూల్ కు రావడానికి మారం చేస్తారని, అలా మారం చేయకుండా అంగన్వాడీలు వారిని ఆటపాటలతో ఆకట్టుకోవాలన్నారు. పుస్తకాల్లోని చదువు మాత్రమే కాకుండా రైమ్స్, కథలు, బొమ్మల ద్వారా, నృత్యం చేస్తూ చదువు చెబితే పిల్లలు సులభంగా అర్థం చేసుకుంటారని సూచించారు. ఆటలతో కూడిన విద్య వల్ల పిల్లల్లో భయం పోయి స్కూల్ అంటే ఇష్టం పెరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త పిల్లలతో స్నేహంగా ఉంటూ వారికి అర్థమయ్యే భాషలో, సరదాగా పాఠాలు చెప్పాలని సూపర్వైజర్లు సూచించారు.

## ప్రమాద బీమా ద్వారా 5 లక్షలు ఆర్థిక భరోసా



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 22 పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా పథకం ద్వారా కొత్తూరు మండలం మెట్టూరు గ్రామానికి చెందిన ముందూరు ప్రకాష్ రావు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ఆయన భార్య ముందూరు జానకి కి రూ.5 లక్షల ప్రమాద బీమా పత్రాన్ని అందజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ప్రమాద బీమా పథకం.. కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. ఇటీవలే ముందూరు ప్రకాష్ రావు ఎలక్ట్రికల్ షాప్ నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముందూరు ప్రకాష్ రావు భార్య ముందూరు జానకి కి రూ.5 లక్షల ప్రమాద బీమా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ తన కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తిని కోల్పోయిన సమయంలో ఆ కుటుంబానికి పార్టీ తరఫున అందుతున్న ప్రమాద బీమా ఆర్థికంగా కొంతమేర భరోసా కల్పిస్తుందని తెలిపారు.పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, కార్యకర్తల కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా వారికి అండగా నిలిచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే ఎంజీఆర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రూపారెడ్డి హత్యను ఖండిస్తూ ఆమనగల్లులో ట్రస్మా భారీ నిరసన ర్యాలీ

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి

బెదిరింపులు, దాడులు, వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్



ఆమనగల్లు, ఆగస్టు 21: నల్లగొండ జిల్లాలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి రూపారెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఆమనగల్లు డివిజన్ ట్రస్మా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆమనగల్లు డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడుగుల, వెల్దండ మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది వందల సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.ట్రస్మా ఆమనగల్లు డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్బిమల్ల శ్రీరామ్




ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ముందుగా రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహిస్తూ రూపారెడ్డి హత్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ట్రస్మా ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. రూపారెడ్డి హత్య ఘటన విద్యారంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిలో భయాందోళనలు కలిగించిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి ప్రాణ, భద్రతకు ప్రభుత్వం తగిన భరోసా కల్పించాలని కోరారు. పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై బెదిరింపులు, భౌతిక దాడులు, వేధింపులు జరగకుండా ప్రత్యేకంగా జిల్లా స్థాయి పోలీస్ నోడల్ అధికారి వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొనేలా ప్రభుత్వం అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యారంగంలో పనిచేసే వారి భద్రతను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని తెలిపారు.ర్యాలీ అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ట్రస్మా ప్రతినిధులు అధికారికి వినతిపత్రం అందజేశారు. రూపారెడ్డి హత్య ఘటనపై న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన రక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ట్రస్మా ప్రతినిధులు అల్లాజిగౌడ్, అవ్వారి శివలింగం, అవ్వారి నిరంజన్, గోలి శ్రీనివాసులు, కోట్ల వెంకటేష్, ఆమనగంటి సంజీవ్ కుమార్, కమటం శేఖర్, యు. శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణస్వామి, ఆంజనేయులు, జంగయ్యగౌడ్, రామస్వామిగౌడ్, తిరుమలేష్, శ్రీశైలం, రమేష్, విట్టల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ విద్యారంగం రక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ట్రస్మా నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్..!!

పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్మలిస్టులే..



ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసే వారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరవని భారత సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్, ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై, అట్టి పోలీస్ లపై వేట తప్పదని హెచ్చరించిన సుప్రీం కోర్ట్..!!

## మామడ అటవీ శాఖ 'ద్వంద్వ' నీతి పేదలపై ప్రతాపం.. బడా బాబులకు దాసోహం!

ఓ బడా ..రాజకీయ నాయకుడు హస్తం ఉందా?

నిర్మల్ ఆగష్టు 22 మామడ మండలంలో అటవీ శాఖ అధికారుల పక్షపాత వైఖరి, ద్వంద్వ విధానాలు స్థానికంగా తీవ్ర ఆగ్రహజ్వాలలను రగిలిస్తున్నాయి. బతుకుచెరువు కోసం అటవీ ప్రాంతాన్ని అనుకుని ఉన్న చిన్నపాటి గుంత భూమిని సాగు చేసుకుంటూ పొట్ట పోసుకునే పేద ఆదివాసీలపై అటవీ శాఖ సిబ్బంది సింహ స్వప్నంలా విరుదుకుపడుతున్నారు. గిరిజనులు తమ పొలం సరిహద్దుల్లో ఉన్న చిన్న చెట్టును తొలగించినా లేదా కొద్దిపాటి భూమిని సరిచేసుకున్నా రాజ్యాంగేతర శక్తుల్లా ప్రవర్తిస్తూ, వారిపై తప్పుడు కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారు. అయితే, అదే సమయంలో కోట్లాది రూపాయల విలువైన రిజర్వ్ ఫారెస్ట్ భూమిని నిలువునా ఆక్రమించి, ఏకంగా రైస్ మిల్లులు, వాణిజ్య సముదాయాలు నిర్మించిన అగ్రవర్ణ బడా వ్యాపారుల పట్ల మాత్రం అధికారులు అమితమైన మమకారాన్ని ఒలకబోస్తుండడం గమనార్హం. పేద అదివాసులకు ఒక న్యాయం, ధనిక వ్యాపారులకు మరొక న్యాయమా అంటూ స్థానిక ప్రజలు, గిరిజన సంఘాల నాయకులు అధికారులను నేరుగా ప్రశ్నిస్తున్నారు.

### రూ. కోట్ల విలువైన రిజర్వ్ ఫారెస్ట్ భూమి ఆక్రమణ

మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని అనుకుని, హెచ్పీ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న అత్యంత విలువైన మానుడ బీట్, కాంపార్ట్ మెంట్ నంబర్ 946 పరిధిలోని సర్వే నంబర్ 81లో దాదాపు ఎకరంన్నరకు పైగా రిజర్వ్ ఫారెస్ట్ భూమి ఆక్రమణకు గురైంది. సనా రైస్ మిల్ యజమాని ఈ అటవీ భూమిని ఆక్రమంగా స్వాధీనం చేసుకుని, చుట్టూ 53 సిమెంట్ స్తంభాలను నాటి కంచె ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, అందులో వరి ధాన్యం బస్తాలను నిల్వ చేయడానికి పక్కా భవనాలు, భారీ వే బ్రిడ్జి వంటి వాణిజ్య కట్టడాలను నిర్మించారు. సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన అధికారిక పత్రాలు ఈ అక్రమ ఆక్రమణల గుట్టును పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశాయి.

### కేసు నమోదైనా ముందుకు పదని చర్యలు

ఈ ఆక్రమణపై అటవీ శాఖ అధికారులు 2019 ఫిబ్రవరి 14న పిఓఆర్ నంబర్ 6794/272 ద్వారా తెలంగాణ ఆటవీ చట్టం 1967, ఐపీసీ సెక్షన్ 447 కింద కేసు నమోదు చేసి, నిర్మల్ ప్రధను శ్రేణి మేజిస్ట్రేట్ కోర్టులో రార్జ్ షీట్ కూడా దాఖలు చేశారు. అయితే కేసు నమోదై ఏళ్లు గడుస్తున్నా ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవడంలో గానీ, అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంలో గానీ అధికారులు ఎలాంటి చొరవ చూపలేదు. కేవలం 2024 జులై 05, నవంబర్ 06 తేదీల్లో నామమాత్రపు షోకాజ్ నోటీసులు జారీ చేసి తన బాధ్యత తీరిపోయినట్లు ప్రవర్తిస్తున్నారు. సదరు యజమాని నోటీసులను స్వీకరించి కూడా ఎలాంటి వివరణ ఇవ్వకపోయినా అధికారులు తదుపరి కఠిన చర్యలకు ఉపక్రమించకపోవడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు మారాయనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు మామడ గ్రామ పంచాయతీ కూడా రంగంలోకి దిగి, సదరు రైస్ మిల్, వాణిజ్య సముదాయాలకు ఎలాంటి గ్రామ పంచాయతీ అనుమతులు లేవని, అవి పూర్తిగా ఆక్రమ నిర్మాణాలని నోటీసులు జారీ చేసినప్పటికీ అటవీ శాఖ అధికారులు మాత్రం

**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఆందోళన బాటలో ఆదివాసీ సంఘాలు**

**కళ్లముందే ఎకరంన్నర అటవీ భూమిని మింగేసి వ్యాపారం చేసుకుంటుంటే మౌనం వహిస్తున్న అధికారుల వెనుక ఉన్న అసలు కారణాలను వెలికితీయాలని గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి. భారీగా ముడుపులు తీసుకుని ఆక్రమాలకు, సహకరించిన అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ మరియు అటవీ శాఖల అధికారులు. వెంటనే సంయుక్తంగా స్పందించి, రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో నిర్మించిన సనా రైస్ మిల్ అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో అటవీ శాఖ పక్షపాత వైఖరికి నిరసనగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అలాగే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.**

## మంత్రాలయం సర్వసభ్య సమావేశంలో అధికారుల గైర్హాజరు-సభ్యుల ఆగ్రహం



మంత్రాలయం, , ఆగస్టు 22 శివ సూర్య,:మంత్రాలయం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గిరిజమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సెప్టెంబర్




25తో ఎంపీటీసీల పదవీకాలం ముగియనుండటంతో ఇదే చివరి సమావేశం కావడంతో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను ఎంపీడీవో నూర్జహాన్, వైసీపీ నేత విశ్వనాథరెడ్డి ఘనంగా సత్కరించారు. సమావేశంలో ఎంఈవో విద్యాశాఖ అభివృద్ధి పనులపై, వెలుగు ఏపీఎం మహిళా సంఘాల రుణాలు, పురోగతిపై, వ్యవసాయ అధికారి రైతు పథకాలు, విత్తనాల పంపిణీపై మాట్లాడారు. అయితే ఆర్టీసీ, విద్యుత్, హౌసింగ్ అధికారులు గైర్హాజరు కావడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఎన్నికల విధులకు వెళ్లారని ఎంపీడీవో తెలపగా, అలాంటప్పుడు సమావేశాన్ని వాయిదా వేయాలని సభ్యులు సూచించారు. తమ గౌరవ వేతనాలు మంజూరు చేయాలని ఎంపీటీసీలు కోరారు.

## తుంగభద్రలో విషాదం.. సూళేకేరి తల్లీకూతుళ్లు గల్లంతు

గాలింపు ముమ్మరం చేయాలని సూచించిన బాలనాగిరెడ్డి



మంత్రాలయం శివ సూర్య,ఆగస్టు 22కౌతాళం విహారయాత్ర విషాదంగా మారింది. హంపీ సమీపంలో తుంగభద్ర నదిలో స్నానానికి దిగిన కౌతాళం మండలం సూళేకేరి గ్రామానికి చెందిన తల్లీకూతుళ్లు గల్లంతయ్యారు. గల్లంతైన వారిని సూళేకేరికి చెందిన షాహీన్(38), ఆమె కుమార్తె యాస్మీన్(13)గా గుర్తించారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కర్ణాటక అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే, గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని, అధునాతన బృందాలతో గాలింపు చేపట్టాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## సమస్యల పరిష్కారానికి సామాజిక శంఖారావం జాతా




మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 22:పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సామాజిక శంఖారావం ఆటో జాతా నిర్వహించారు. మంత్రాలయంలోని 22 గ్రామాల దళితవాడల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్మశాన వాటికల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు ఆరోపించారు. అధికారులు పట్టించుకోవడం లేదని, 24న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డిప్యూటీ సీఎం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇండియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జాతీయస్థాయి మీడియా ఎడిటర్ల చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ అవార్డును స్వీకరించారు.

## కోటకొండలో రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ అడ్డుకున్న బీజేపీ నాయకులు

ప్రధాని ఫోటో పెట్టాలని డిమాండ్



నారాయణపేట ఆగస్టు 22: స్మార్ట్ రేషన్ కార్డుపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో పెట్టకపోవడాన్ని నిరసిస్తూ వెంటనే ప్రధాని ఫోటో పెట్టి రేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నారాయణపేట జిల్లా ,మండలంలోని కోట కొండ గ్రామంలో బిజెపి నాయకులు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నీ అడ్డుకు న్నారు.రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీలో ఒక్కొ క్కరికి ఐదు కిలోల చొప్పున కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఇలా ఉచితంగా పంపిణీ చేస్తున్న మన ప్రధా ని నరేంద్ర మోడీ ఫోటోను స్మార్ట్ కార్డులపై ఉంచక పోవడంతో కేవలం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటో, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఫోటో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటో లు మాత్రమే పెట్టి పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిం చారు. కార్డులపై నరేంద్ర మోడీ ఫోటోను కూడా పెట్టీ స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీని చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కెంచే శ్రీనివాసులు,జిల్లా నాయ కులు చెన్నప్పయాదవ్ , నాయకులు భగవాన్ శంక ర్ ,చర్లపల్లి ఆంజనేయు లు,వేపూర్ రవికుమార్, ఈగలి వెంకటేష్, సూర్తి సాయికిరణ్ ,నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు రాజా బహదూర్ వెంకట్రామరెడ్డి



నారాయణపేట ఆగస్టు 22:నిజాం పరిపాలనలో రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి కొత్వాల్ గా పనిచేసి ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ లొ గల పేద రెడ్డి విద్యార్థులకు విద్యతో పాటు వారు ఉండి ఉన్నత చదువులు చదువు కునేం దుకు నిజాం నవాబును ఒప్పించి హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసిన రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి ఆదర్శ నియుడని రెడ్డి సంక్షేమ సంఘం నాయ కులుపేర్కొన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం లో ఆయన జయం తిని ఘనంగా నిర్వహించి నివాళిఅర్పించారు. రెడ్డి మహిళల కొరకు వసతి గృహలను ఏర్పాటు చేసి నిస్వార్థ సేవలను అందిం చిన మహా నీయుడని జిల్లా రెడ్డి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కే సుదర్శన్ రెడ్డి అధ్యక్షులు వెంకట్రామ రెడ్డి ప్రధాన కార్యదర్శి గవినోళ్ల వెంకట్ రెడ్డి అన్నారు. రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి వనపర్తి జిల్లా రాయం పేట గ్రామంలొ జన్మించి నిజాం పరిపాలనలొ కొత్వా ల్ గా అంకితభావంతో పనిచేసి పేద రెడ్డి మహిళల చదువుకు ప్రాముఖ్యత నందించిన ఆదర్శనీయు డని అన్నారు ఈకార్యక్ర మంలో నియోజకవర్గ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు జి ఆర్ రెడ్డి ,మండల అధ్యక్షులు బాస్కర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ మధుసుధన్ రెడ్డి, పెద్ద రాంరెడ్డి ,చిన్న రాంరెడ్డి, అనంత్ రెడ్డి,రాఘవరెడ్డి, వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7 సన్నరకం వరి ఉత్పత్తికి ప్రభుత్వం ఆదేశాలు

జిల్లా వ్యవసాయ అధికారి సక్య నాయక్

నారాయణపేట ఆగస్టు 22:వానాకాలం 2026 పంట కాలంలో ఏడు సన్న రకాల వరి విత్తనాలను తెలంగాణ ప్రభుత్వము సాగు చేయాల ని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా వ్యవసాయ అధికారి సక్య నాయక్ తెలిపారు. ఈ సన్న రకాలు వరి వొడ్లను ప్రభు త్వము కొనుగోలు కేంద్రల ద్వారా మద్దతు ధరకు కొను గోలు చేసి ఒక క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. అందువలన రైతు లు సాగు చేసుకున్న ఏడు రకాలు బిపిటి 52 04, ఆర్ ఎన్ఆర్ 15 0 48, కేఎన్ ఎమ్ 16 38, కేఎన్ఎం 7715, జైశ్రీరామ్, హెచ్ఎం టి సోనా మరియు డబ్ల్యూ జి ఎల్ 44 మొదలగు రకా లను సాగు చేసిన రైతులు ఏ దుకాణంలో విత్తనాలు కొన్నారో ఆ దుకాణం దగ్గరి కి వెళ్లి తమ పేర్లను నమో దు చేయించుకోవాలనీలేదా రైతులు తమ సొంత వరి విత్తనాలను విత్తుకున్న ట్లయితే వ్యవసాయ విస్తీర్ణ అధికారి కి ధ్రువీకరణ పత్ర ము అందజేయాలనీ తెలిపారు. లేనియెడల ఆన్లైన్లో పేర్లను నమోదు చేయని రైతుల వడ్లను ప్రభుత్వం కొనడానికి వీలు లేదనీ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆన్లైన్లో తమ పేర్ల ను నమోదు చేసుకోవాలని సూచించారు.

## దామరిగిద్ద మండల సర్వం చులు సంఘం అధ్యక్షుడు గా శరణ్యనాయక్



నారాయణపేట ఆగస్టు 22:దామర్ గిద్ద మండలం సర్పంచ్ ల సంఘము అధ్యక్షులుగా దామర్ గిద్ద తండా సర్పంచ్ శరణ్య నాయక్ ను మండల గౌరవ అధ్యక్షులుగా దామర్ గిద్ద సర్పంచ్ కనికి రెడ్డినీ ప్రధాన కార్యదర్శిగా లాలప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ లు మిగతా కార్య వర్గం సభ్యులందరికీబాపన్ పల్లి సర్పంచ్, ఉమ్మడి పాలమూరు జిల్లా సర్పంచ్ ల సంగం మాజి ప్రధాన కార్యదర్శి గవినోళ్ల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## పాలిటెక్నిక్ కళాశాల కు సంబంధించి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలి.

చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్.



శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ బి. చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి శక్తి ( కార్మిక శాఖ) విభాగంలోకి తీసుకు రావడంతో పాటు స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేస్తూ తెచ్చిన జీవో నెంబర్ 97 ను తక్షణమే రద్దు చేయాలని , ఆగష్టు 23 2026 నాడు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన సభలో దళిత , గిరిజన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్ష ల రూపాయలు తక్షణమే అమలు చేయాలి , రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న లక్షలాది నిరుద్యోగులకు వెంటనే ఆదుకోవాలని , కాంట్రాక్టుల్లో ఎస్సీ , ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్గ యాదయ్య ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ , బిసి , ఎస్సీ , ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్ , మునుగోడు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి పూదరి సైదులు , సాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆదిమళ్ళ సత్య నారాయణ , చనగళ్ళ కోటేష్ , యడవెళి శ్రీనువాస్ , రేపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల కు సంబంధించి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలి.

చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ బి. చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి శక్తి ( కార్మిక శాఖ) విభాగంలోకి తీసుకు రావడంతో పాటు స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేస్తూ తెచ్చిన జీవో నెంబర్ 97 ను తక్షణమే రద్దు చేయాలని , ఆగష్టు 23 2026 నాడు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన సభలో దళిత , గిరిజన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్ష ల రూపాయలు తక్షణమే అమలు చేయాలి , రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న లక్షలాది నిరుద్యోగులకు వెంటనే ఆదుకోవాలని , కాంట్రాక్టుల్లో ఎస్సీ , ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్గ యాదయ్య ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ , బిసి , ఎస్సీ , ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్ , మునుగోడు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి పూదరి సైదులు , సాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆదిమళ్ళ సత్య నారాయణ , చనగళ్ళ కోటేష్ , యడవెళి శ్రీనువాస్ , రేపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు...

పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహా యోధుడు..

తన పార్థివ దేహాన్ని గాంధీ ఆసుపత్రికి మెడికల్ విద్యార్థుల చదువుల కోసం దానం చేసిన మహానేత..

సి పి ఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దులు జంగయ్య..





న్యూస్ 22 కొందుర్గ్..సిపిఐ జాతీయా మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డిజీవితం నేటి కమ్యూనిస్టు నాయకులకు ఆదర్శప్రాయమని అన్నారు కార్యకర్తల పట్ల కమ్యూనిస్టు నాయకుల పట్ల ఆయన ఎంతో ప్రేమ అభిమానాలతో ఉండేవారని ప్రజా సమస్యలపై పార్లమెంటు లోపల బయట ఎన్నో పోరాటాలు చేసిన మహాయోధులు అని ఆయన అన్నారు ఆయన జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా పోరాటాలకి అంకితం చేశారని తను మరణించి కూడా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో తన పార్థక దేహాన్ని గాంధీ ఆసుపత్రికి మెడికల్ విద్యార్థుల చదువుల కోసం దానం చేశారూ ..నేను చనిపోవచ్చు కానీ నా శరీరం మెడికల్ విద్యార్థుల చదువుల కోసం ఉపయోగపడాలని ఉద్దేశంతో నా శరీరంపై మెడికల్ విద్యార్థులు పరిశోధించి నేర్చుకొని భవిష్యత్తులో ఈ దేశానికి ఓ గొప్ప డాక్టర్లుగా తయారయ్యి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తన దేహాన్ని గాంధీ మెడికల్ ఆసుపత్రికి ఇవ్వటం అనేది ఓ గొప్ప సంకల్పమని అలాంటి సంకల్పాన్ని తన జీవితంలో నెరవేర్చుకున్న మహానీయుడు అతని ఆశయాలను భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లేడు చౌదరిగుడా మండల కార్యదర్శి జిల్లా సమితి సభ్యులు జిల్లెల్ల వెంకటేష్ నాయకులు పిజంగయ్య సి జంగయ్య బి యాదయ్య ఎండి రఫీ రాములు యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ రాజ్యాధికాం పార్టీలో చేరిన దర్గా వెంకటయ్య , రాధా కృష్ణ.

సామాజిక రాజ్యాధికారమే మా లక్ష్యం.

బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజకీయ సామాజీక రాజ్యమే మా లక్ష్యం.

సామాజీక రాజకీయ చైతన్యం వైపు యువత అడుగులు.





న్యూస్ 22 కొందుర్గ్ :సామాజీక, రాజకీయ చైతన్యం వైపు నేటి యువత అడుగులు వేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సూచించారని ఆ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామానికి మాజీ సర్పంచ్ భర్త దర్గా వెంకటయ్య శనివారం తన అనుచరులతో కలిసి ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత, ప్రస్తుత శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారన్నారు. పార్టీ ఎజెండా, లక్ష్యలను అనుసరి...

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకోవడం ప్రతి ప్రక్షాల పార్టీలే వాసిరెడ్డి నరేష్ రాష్ట్ర కోఆర్డినేటర్ మీడియా,కమ్యూనికేషన్స్



గండిపేట, ఆగస్టు 22 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను, రాష్ట్ర అభివృద్ధి అడ్డుకోవడం బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలేని రాష్ట్ర కోఆర్డినేటర్ మీడియా,కమ్యూనిషన్స్ ఇంచార్జీ వాసిరెడ్డి నరేష్ తీవ్రంగా ఖండించారు. స్వార్థ రాజకీయ కారణాలతో ముఖ్యమంత్రి విదేశీ పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ అభివృద్ధిని, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను అడ్డుకోవడమేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ.... సీఎం అమెరికా పర్యటన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, తెలంగాణ అభివృద్ధికి పెట్టుబడులను తీసుకురావడం, కొత్త కొత్త పరిశ్రమలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవడం, రాష్ట్ర విద్య రంగాన్ని ఆధునికరించడం కోసం చేపట్టిన పర్యటన అని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకుల పిల్లలు విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను చదువుకోవచ్చు, ప్రపంచ స్థాయి యూనివర్సిటీలో విద్యను అభ్యసించవచ్చు కానీ అదే స్థాయి ముఖ్య అవకాశాలను తెలంగాణలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తే ఎందుకు అడ్డుకుంటున్నా రని ఆయన ప్రశ్నించారు. ఉన్నత విద్య నీ పిల్లలకైనా? పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందకూడదా? అని వాసిరెడ్డి నరేష్ నిలదీశారు. ప్రధాని మోడీ విదేశాలకు వెళ్లి ఇతర దేశాల నాయకులను కలవచ్చు పెట్టుబడుల కోసం పర్యటించవచ్చు అయితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లకూడదా అని ప్రశ్నించారు. భారతదేశానికి అమెరికాతో ఉన్న సంబంధాలు పర్యటన ఉద్దేశాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించడం దురదృష్టకరమన్నారు. తెలంగాణకు పెట్టుబడులు వస్తే పరిశ్రమలు వస్తే ఉద్యోగ అవకాశాలు పెరిగితే బిజెపి టిఆర్ఎస్ నాయకులకు ఎందుకు భయమని వాసిరెడ్డి నరేష్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకోవడం ద్వారా తెలంగాణ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలని కుట్ర జరుగుతోందనే అనుమానం ప్రజల్లో కలుగుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ప్రతిపక్ష పార్టీల నాయకులను వాసిరెడ్డి నరేష్ కోరారు. తెలంగాణలోని ప్రతి విద్యార్థి అంశంపై బీజేపీని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అమెరికాకు వెళితే అది వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు తెలంగాణకు పెట్టుబడులు ఉద్యోగాలు ఆధునిక విద్య ప్రపంచ స్థాయి అవకాశాలు తీసుకురావడం కోసమేనని అన్నారు. ఆ పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ భవిష్యత్తును అడ్డుకోవడమే అని వాసిరెడ్డి నరేష్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర పెట్టుబడులు విద్యా అవకాశాలు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.తెలంగాణ రెడ్డి సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రంథాలయ మాజీ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి,తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు వంగాల అనిల్ రెడ్డి పాల్గొని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ సమాజంలో విద్యాభివృద్ధికి, మహిళా విద్యకు, సామాజిక సేవకు విశేషంగా కృషి చేసిన మహనీయులని అన్నారు. పోలీసు శాఖలో ఉన్నత పదవిలో పనిచేస్తూనే ప్రజా సేవకు అంకితమై, విద్యా సంస్థల అభివృద్ధికి, పేద విద్యార్థుల ప్రోత్సాహానికి తన వంతు కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ, విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మి అనేక సేవా కార్యక్రమాలకు అండగా నిలిచిన గొప్ప దాతగా, విద్యాభిమానిగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చిరస్మరణీయులని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక సేవ, సమాజ అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘం నల్లగొండ జిల్లా నాయకులు, కోమటిరెడ్డి అరుణ,బుచ్చిరెడ్డి,గాదె సైదిరెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, దొనాలా నాగార్జున రెడ్డి, గుండ్రెడ్డి వెంకట్రెడ్డి, ఏంరెడ్డి సతీష్ రెడ్డి, అలుగుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి కార్యకర్తలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.

## రోడ్డు విస్తరణకు - వాక్ థాన్ ర్యాలీ ప్రజా ఐక్య వేదిక కన్వీనర్ సీతారాం ధూళిపాళ




గండిపేట, ఆగస్టు 22 మణికొండ ఓయూ కాలనీ రోడ్డు విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలి మణికొండ ప్రజా ఐక్య వేదిక కన్వీనర్ సీతారాం ధూళిపాళ అన్నారు. శనివారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని మర్రిచెట్టు ప్రధాన కూడలి వద్ద రోడ్డు విస్తరణకు ఏర్పాటు చేయాలని నిరసన వాక్‌థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మణికొండ నుండి ఓయూ కాలనీ వరకు ప్రతిరోజు నిత్యం వాహనాల రాకపోకలతో పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మర్రిచెట్టు ఓయూ కాలనీ రోడ్డు సాధారణ సమయం సమయంలో అని ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉండగా వాహనాలు, పాదాచారులు వృద్ధులు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్డుపై పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రహదారి సామర్థ్యాన్ని పెంచాలని, ప్రత్యామ్నాయ మార్గాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని అన్యథా ప్రజల భద్రతకు తీవ్ర ముప్పుగా రహదారి మారిందని ప్రజా ఉద్యమంగా ఓ.యూ కాలనీ వరకు వాక్‌థాన్ నిర్వహించారు. అందులో భాగంగా రహదారి మార్గాలకు అడ్డుగా ఉన్న అన్ని విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించి పాదచారులు సురక్షితంగా, నిర్బంధం లేకుండా నడిచే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రజా రహదారులు, ప్రజల డబ్బుతో నిర్మించిన ఆస్తులు నిరుపయోగంగా ఉండటం ఆమోదయోగ్యం కాదు. ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు ప్రారంభించకపోతే, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అవసరమైతే రాస్తా రోకో కార్యక్రమం చేపట్టి ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వెనుకాడబోమని తెలిపారు .త్వరలో ఈ సమస్యను ముందుకు తీసుకెళ్లేందుకు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసేందుకు డిమాండ్ల అమలు కోసం నిరంతరం పోరాడేందుకు ఒక ప్రత్యేక యాక్షన్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.



## బాలల రక్షణ అధికారులు, విద్యా శాఖ టీచర్స్ లకు ఒకరోజు శిక్షణ.డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి కె.మురళీమోహన్,



ఆగస్టు 22 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (లీగల్ సర్వీసెస్) ఆధ్వర్యంలో బాలల రక్షణ అధికారులు, విద్యా శాఖ టీచర్స్ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి కె.మురళీమోహన్, ఎస్పీ డాక్టర్ శబరిష్, లతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. ఉదయం నుండి ప్రారంభమైన ఈ సమావేశం సాయంత్రం ఐదు వరకు కొనసాగనుంది, బాలల రక్షణ వివిధ అంశాలపై జిల్లాలోని ( 122 ) ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టీచర్స్, క్లుప్తంగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయి,ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ జడ్జ్ శ్రీమతి శాలిని షాకేలి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ్, డిస్టిక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ బండారి మల్లయ్య తిరుమల శ్రీవారి ప్రత్యేక "పట్టువస్త్రం" తో ఘన సన్మానం.



ఆగస్టు 22 మహబూబాబాద్ బయ్యారం మండలంలో శ్రీవారి ఆశీస్సులతో లడ్డు ప్రసాదం అందించిన మాజీ ఎంపీటీసీ సనప సోమేష్ బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాూజా) చైర్మన్ బండారి మల్లయ్య తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ఆశీర్వాదంగా తీసుకొచ్చిన శ్రీవారి పట్టు "పట్టు వస్త్రం" తో మాజీ ఎంపీటీసీ సనప సోమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆశీస్సులు సింగల్ విండో చైర్మన్ బండారి మల్లయ్య ఎల్లప్పుడూ ఉండాలని, శ్రీవారి ఆశీర్వాదంతో రైతుల సంక్షేమం కోసంగ్రాూజా ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని చైర్మన్ బండారి మల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నుద్దునూరు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనగిరి దేవేందర్ జన్మదిన వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ల్గొండ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నల్గొండలోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోనగిరి దేవేందర్ చేత కేక్ కట్ చేయించి, ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మారగోని గణేష్ రావుల శ్రీనివాసరెడ్డి, జమాల్ ఖాద్రి,దేప వెంకట్ రెడ్డి, తుమ్మల లింగస్వామి,దొడ్డి రమేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్, గుండెబోయిన జంగయ్య, అల్లి శివశంకర్, కునుకుంట్ల రాజు గంజి రాజేందర్, కోట్ల జయపాల్ రెడ్డి వజ్జ శ్రీనివాస్, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం




మధిర,ఆగస్టు22::డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఖమ్మం ఆదేశాల మేరకు లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ప్రిన్సిపల్ శంకర్ , తౌరియాలి ఆధ్వర్యంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ లీగల్ అవేర్నెస్ మెంబర్ సునీత, సుజాత గార్లు ఈ ప్రోగ్రాం లో ముఖ్య అతిథులుగా పాల్గొని ఉన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ రూపా రెడ్డి గారు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో బాధ్యతతో పనిచేసిన విద్యావేత్త. ఒక ప్రిన్సిపాల్ గా విద్యార్థులకు క్రమశిక్షణ, మంచి నడవడి, బాధ్యత వంటి విలువలను నేర్పడం ఆమె బాధ్యతగా భావించారు.విద్యార్థులారా, ఈ ఘటన మనందరికీ ఒక గుణపాఠం. కోపం, చెడు అలవాట్లు, డబ్బుపై అత్యాశ, తప్పు స్నేహాలు మనిషి జీవితాన్ని ఎంతటి విషాదానికి దారితీస్తాయో మనం ఆలోచించాలి. ఏ సమస్య వచ్చినా హింసకు పాల్పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహాయం తీసుకోవాలి. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి, (మైనర్లు) స్టూడెంట్స్ బైక్ డ్రైవింగ్ మరియు అతివేగం తో డ్రైవింగ్ చేయరాదు. ఫోక్స్ యాక్ట్ పై అవగాహన విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో .కృష్ణ, సాంబయ్య, కృష్ణ, ఉపేందర్, నాగరాజు,లాలయ్య, కొండలరావు అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొని ఉన్నారు.

## మంత్రి కార్యక్రమం ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో మిస్ అలిగిన కాంగ్రెస్ నాయకులు.. హడావుడిగా మరో ఫ్లెక్సీ ఏర్పాటు




ఆదిలాబాదంఆగస్టు ఉట్నూర్, : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణ కేంద్రంలో శనివారం గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పర్యటించారు. బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశ వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఫొటో లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫొటో లేకపోవడంపై కొందరు కాంగ్రెస్ నాయకులు గుసగుసలాడినట్లు సమాచారం. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే స్పందించారు. మంత్రి, ఎమ్మెల్యే వేదికపై కూర్చున్న సమయంలోనే హడావుడిగా మరో నూతన ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అందులో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఫొటోను చేర్చారు.తొలుత ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫొటో లేకపోవడం ఎంతవరకు సమంజసమని పలువురు నాయకులు ప్రశ్నించినట్లు తెలిసింది. విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లిన అనంతరం మొదట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించి, ఎమ్మెల్యే ఫొటోతో నూతన ఫ్లెక్సీని ఏర్పాటు చేసినట్లు సమాచారం.

## దాడిని ఖండించిన సిపిఐ సీజేపీ నాయకులు.



గద్వాల్ (శివాసుర్య )రాజస్థాన్‌లో రాష్ట్రంలో రాజధాని జైపూర్ రాంపూర్ కన్వర్పూర్ ప్రాంతంలో ప్రభుత్వ విద్య పాఠశాల స్థితిగతులపై తెలుసుకోవడానికి వెళుతున్న సి జె పి నాయకులపై జరిగిన దాడిని.సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న టీ జె ఏ సి చిట్టెం కిష్టన్న, ఆశన్న తదితరులు ఖండించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ, రాజస్థాన్ రాష్ట్రం రాజధాని జైపూర్ సమీపంలో రాంపురా కన్వర్ పురా ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల దుస్థితిని పరిశీలించడానికి వెళ్లిన సి జె పి కో కన్వీనర్ ఆశుతోష్ రాంక ఆయన బృందంపై వాహనాలను ధ్వంసం చేయడం దుండగులు రాళ్లదాడి చేయడం జరిగింది.సి జె పి నాయకులపై జరిగిన హేయమైన దాడిని తీవ్రంగా సి పి ఐ ,టి జే ఏ సి ఖండిస్తున్నాము.రాజస్థాన్ రాష్ట్రంలో ఆర్ ఎస్ ఎస్ ,భారతీయ జనతా పార్టీ కి చెందిన మూకలు, ప్రజాస్వామ్య హక్కుల గురించి ప్రశ్నించే నాయకులపై దాడులకు పాల్పడిన భౌతిక దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు, నిరసనలకు స్థానం ఉంటుంది. కానీ, రాజకీయ కక్షతో భౌతిక దాడికి దిగడం హేయమైన చర్య. దేశంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడానికీ, ప్రత్యర్థులపై దాడులు పెరగడానికీ ఈ ఘటనే నిదర్శనం. దాడికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలి. గాయపడిన నాయకులకు మెరుగైన వైద్యం అందించాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఇలాంటి హింసా రాజకీయాలను అణచివేయాలని చిట్టెం కిష్టన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పిల్లల ఎదుగుదలలో అభివృద్ధి చెందాలి



నందవరం, శివసూర్య, ఆగస్టు 22:పిల్లలు చదువులతో పాటు క్రీడల్లోనూ, భాషలోనూ, సామాజిక నైతిక, తదితర అభివృద్ధి పథంలో నడిపించడమే ఐసిడిఎస్ యొక్క ముఖ్య ధ్యేయమని కె ఆర్ పి శిరీష మేడం గారు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన నందవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నీలమ్మ, డి ఆర్ పి లైన సురేష్, నాగరాజు టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జ్ఞాన జ్యోతి కార్యక్రమానికి మండలంలోని అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు. అబ్జర్వర్ గా హాజరైన కె ఆర్ పి శిరీష మేడం గారు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల



లోపల పిల్లలందరికీ అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబుద్ధులు భవిష్యత్తు ఎదుగుదల ప్రాణాళికకు తొలిమెట్టు అన్నారు. అసెస్మెంట్ ప్రాధాన్యతను తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాలే ప్రతి ఒక్కరికి భవిష్యత్తుకు పునాదులు అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో క్రమశిక్షణతో పాటు అక్షరాభ్యాసంతో పాటు, పిల్లల ఎదుగుదల సామాజిక ఎదుగుదల, అభివృద్ధిలో ఎదుగుదల, క్రీడల్లో ఎదుగుదల, వంటి మార్పులు చిన్న చిన్నగా మొదలై జ్ఞానం పెంపొందే విధంగా క్రీడలతో, విద్యాభ్యాసంతో ఎదుగుదలకు అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు ట్రైనింగ్ నిర్వహించి, ఏ విధంగా పిల్లలను ఎదుగుదలకు కృషి చేయాలి, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి, అదేవిధంగా పుట్టిన బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎందుకు తాగించాలి, దానితోపాటు చిన్నచిన్నగా తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే యుక్తవయసు బాలికలు, లైంగిక వేధింపులను ఏ విధంగా ఎదుర్కొనాలి, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, మహిళలు విద్యతోపాటు క్రీడల్లోనూ అన్ని రంగాల్లో రాణించే విధంగా అంగన్వాడీ కేంద్రం నుండి మొదటి దశతో ప్రారంభమై భవిష్యత్తు పునాది వరకు ఏకాగ్రతతో పట్టుదలతో సాధించి విజయం చేకూరాలని తదితర అంశాలపై టీచర్లతో నృత్యాల ద్వారా నాట్యం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం సుడా చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన

--ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 22 : శ్రీకాకుళం జిల్లా సుడా చైర్మన్ కోరికన రవికుమార్ కి జనసేన పార్టీ రాష్ట్రస్థాయి చేరికల కమిటీలో కీలక బాధ్యతలు అప్పజెప్పినందుకు పాతపట్నం ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనునిత్యం ప్రజల కోసం,జనసేన పార్టీ కోసం పనిచేసినటువంటి వ్యక్తికి గుర్తించి నేడు బాధ్యతలు అప్పగించినందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల విధి విధానాల రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కమిటీలో చోటు కల్పించడంలో పార్టీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు జనసేన పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సుడా చైర్మన్ రవికుమార్ కి బాధ్యతలు అప్పజెప్పినందుకు పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతానికి కట్టుబడి అందరము కలిసికట్టుగా పనిచేస్తామని తెలియజేస్తూ... కోరికాన రవికుమార్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## హోళగుంద మండలంలో ఎమ్మార్పీఎస్ - ఎం ఎస్ పి నూతన గ్రామ కమిటీల నిర్మాణం




హొళగుంద శివసూర్య న్యూస్ ఆగష్టు 22:లిపద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి ఆదేశాల మేరకు, గత రెండు రోజులుగా హోళగుంద మండలంలోని వివిధ గ్రామాల్లో లి ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి గ్రామ కమిటీల నూతన నిర్మాణలి కార్యక్రమం కొనసాగింది.ఈ కార్యక్రమం లి ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కెంచప్ప, దేవప్పలి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇన్‌చార్జి సంజప్ప మాదిగ, ఎంఎస్పి మాజీ జిల్లా కార్యదర్శి పకీరప్ప మాదిగ, ఆలూరు తాలూకా కో-ఇన్‌చార్జి మల్లికార్జున మాదిగ పాల్గొని నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల సాధన, సామాజిక సమానత్వం మరియు రాజ్యాధికార సాధన లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేసి, రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకునే దిశగా ముందుకు సాగాలని తెలిపారు.అలాగే యువత, మహిళలు మరియు ప్రతి కుటుంబాన్ని ఉద్యమంలో భాగస్వామ్యం చేసి, సామాజిక గౌరవం, సమానత్వం, విద్య, ఉపాధి మరియు రాజకీయ సాధికారత కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో లి ఎంఎస్పిమండల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరకన్వి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పల్లి ఈరన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పంచగుండిగా వెంకటేష్, ఎంఎస్పి సీనియర్ నాయకులు గోవర్ధన్, శేషగిరి, హనుమప్ప, ఎదీ ఆంజనేయ్య, గోవిందులి తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ కమిటీ నాయకులు ఎల్లప్ప, కృష్ణ, అనిల్, వీరేష్, తిప్పన్న, ఉసేనప్ప, గోపాల్, బిలేకల్లప్ప, మారెప్ప, శివప్ప, శేఖర్, మహానంది, రామప్ప తదితర గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నూతనంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీలు ఉద్యమాన్ని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి, అణగారిన వర్గాలకు సమానత్వం, ఆత్మగౌరవం, రాజ్యాధికారం సాధించే దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

## సీతంపేటలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖః ప్రిన్సిపల్ సెక్రటరీ ని, ఐటీడీఏ పీఓ ని కలిసిన

ఎమ్మెల్యే ఎంజీఆర్



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 22: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు శనివారం సీతంపేట ఐటీడీఏ కార్యాలయం లో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయుక్ ని, ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ ని కలిశారు. పాతపట్నం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ప్రత్యేకంగా నియోజకవర్గంలో ఐటీడీఏ ఏర్పాటుకు అవసరమైన చర్యలు, ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణం, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, గిరిజన ప్రజల జీవన విధానం, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా వివరించారు.అలాగే లబ్బా,అల్తీ , బొండిగూడ తదితర గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా, మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అబలసింగి పాఠశాలకు నూతన భవనం నిర్మించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ని ఎమ్మెల్యే కోరారు.గిరిజన యువత, స్వయం ఉపాధి కోరుకునే లబ్ధిదారులకు ట్రైకర్ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన గిరిజనులకు రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కోరారు.గిరిజన రైతులకు వ్యవసాయ పనిముట్లు, అవసరమైన వ్యవసాయ పరికరాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ పనుల్లో రైతులకు ఆధునిక పరికరాలు అందుబాటులోకి వస్తే సాగు వ్యయం తగ్గి, గిరిజన రైతుల ఆదాయం మెరుగుపడే అవకాశం ఉంటుందని వివరించారు. నియోజకవర్గంలని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంతో పాటు, గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందించాలని, ఐటీడీఏ పరిధిలో రహదారులు, విద్యా సంస్థలు, వ్యవసాయం, ఉపాధి ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ని ఎమ్మెల్యే ఎంజీఆర్ విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై దిలీప్ కుమార్ గురజాల.

ముద్ర లోన్,డిజిటల్ అరెస్ట్,ఓటిపి,-యూపీఐ హనీ ట్రాప్ మోసాలపై అవగాహన...

సైబర్ మోసానికి గురి అయితే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి : ఎస్సై దిలీప్ కుమార్ గురజాల

మహిళలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన.. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లపై,శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠినచర్యలు తప్పవు: ఎస్సై దిలీప్ కుమార్ గురజాల.



హొళగుంద శివ సూర్య న్యూస్: ఆగస్టు 22 : మండలం పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో మహిళలపై నేరాలు, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, లోన్ యాప్ లో మోసాలు, ముద్ర లోన్ మోసాలు, మొదలైన వాటి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ తెలియజేశారు. ముద్ర లోన్ మంజూరు అయిందని తక్కువ వడ్డీకే రుణం ఇప్పిస్తామని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను రైతులను మోసం చేస్తున్నారని ఎస్సై అన్నారు. సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్ వాట్సాప్ సందేశాలు సోషల్ మీడియా ద్వారా ప్రజలను సంప్రదించి లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్ జీఎస్టీ, సెక్యూరిటీ డిజిటల్ తదితర పేర్లతో ముందుగా డబ్బులు చెల్లించమని కోరుతున్నారని



తద్వారా సైబర్ నేరగాల వలలో పడకూడదని ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి తెలిపి మరియు నిర్భయ చట్టం, ఫోక్స్ చట్టం గురించి, మహిళలపై నేరాలు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అనంతరం రోడ్డు భద్రతలో భాగంగా.. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ సందర్భంగా ప్రజాశాంతికి శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా నడుచుకోవాలని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గజ్జహల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వంతెన నుఢీకొట్టిన కారు ఒకరు మృతిఇరువురికి గాయాలు





రేపల్లె ఆగస్టు 21 గుంటూరుపట్టణము గోరంట్ల కు చెందిన మాలెంపాటి రవికుమార్ తండ్రి సాంబశివరావు, 62 సంవత్సరములు, అను అతను రియల్ ఎస్టేట్ వ్యాపారము చేస్తూ ఉంటాడు. ఈ రోజు అనగా ది.21.08.2026 వ తేదీన రవికుమార్, ఉప్పులూరి శ్రీ కృష్ణ శ్రీనివాస్, మరియు లు కొమ్మినేని శ్యాంబాబు కలసి రవికుమార్ యుక్కఏపీ 27 బిసి 4735 నంబర్ గల హోండా అమేజ్ కారు లో గుంటూరు రేపల్లె లోని నేతాజీ నగర్ లో ని ఒక అపార్ట్ మెంట్ వద్ద కు వచ్చి ఒక ప్లాట్ ను చూసి తిరిగి గుంటూరు కు తిరిగి వెళ్ళు క్రమములో మద్యాహ్నము షుమారు 12 గంటల సమయము కు రేపల్లె నుండి భట్టిప్రోలు వెళ్ళు జాతీయ రహదారీ 216 రోడ్ లో కాల బైరవ స్వామి గుడి దగ్గర లో గల మురుగు కాలువ వద్దకు వెళ్ళు సరికి రవికుమార్ కారును అతి వేగముగా, అజాగ్రత్తగా, నడుపుతూ కాలువ పై ఉన్న వంతెనను గుద్దినట్లు, రవికుమార్ అక్కడికక్కడే చనిపోయినట్లు, మిగిలిన ఇద్దరిని చికిత్స నిమిత్తము రేపల్లె ప్రభుత్వ హాస్పిటల్ కు 108 అంబులెన్స్ లో తీసుకువచ్చినట్లు ఉప్పులూరి శ్రీ కృష్ణ శ్రీనివాస్ ఇచ్చిన రిపోర్ట్ పై సిఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## జీనియస్ స్కూల్ లో ఈరోజు
## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో గ్రీన్ డే నిర్వహించారు

, సంగారెడ్డి ప్రతినిది ఈరోజు జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో గ్రీన్ డే నిర్వహించారు విద్యార్థులు



గ్రీన్ డే సందర్భంగా ఆకుపచ్చ రంగు లోవస్త్రధారణ మరియు వివిధ రకమైన ఆకృతులను ఆకుపచ్చని రంగులో తయారు చేశారు గ్రీన్ డే సందర్భంగా పాఠశాల ఆవరణలో "వన మహోత్సవం" నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి శ్రీమతి అంజనీ దేవి-ప్రూఫా శ్రీనివాస్ , జజ



శేఖర్, మెలిగిరిపేట సర్పంచ్ షాబుద్దీన్ పాల్గొన్నారు ఫ్రూఫా అంజనీ దేవి మాట్లాడుతూ పాఠశాలలో ప్రకృతి పై ప్రేమను అవగాహనను పెంచడానికి గ్రీన్ డే నిర్వహించినందుకు జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీమతి ముద్ద శశికళ నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్ సెక్రటరీ పోల వెంకటేశం కరెస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ ప్రీతి వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## 18వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు
## హామీ 18 వ వార్డు కౌన్సిలర్ బిట్ల నిఖిత ప్రేమ్ కుమార్

,సంగారెడ్డి ప్రతినిధి సదాశివపేట: 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ





మరియు రోడ్డు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నిఖిత ప్రేమ్ మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ కి వినతిపత్రం సమర్పించారు. వార్డులోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ సాధారణ నిధుల నుండి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్డు నిర్మించాలని కౌన్సిలర్ కోరారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత పనులను పరిశీలించి త్వరలోనే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, 18వ వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వరకు ప్రయత్నం కొనసాగిస్తామని తెలిపారు.

## డివైఎఫ్ఐ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

**సదాశివపేటలో గోడపత్రిక ఆవిష్కరణ --- జిల్లా కార్యదర్శి టి. అనిల్**

, సంగారెడ్డి ప్రతినిధి సదాశివపేట: డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం



చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. అనిల్ పిలుపునిచ్చారు. శనివారం సదాశివపేట పట్టణంలోని డివైఎఫ్ఐ కార్యాలయం ఎదుట జిల్లా నాలుగో మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో విద్యార్థి, యువజన సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, వారి హక్కుల కోసం డివైఎఫ్ఐ నిరంతరం ముందుండి ఉద్యమిస్తోందని అన్నారు. జిల్లాలోని యువతీ యువకులకు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తే ప్రభుత్వాలను ప్రశ్నించే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డివైఎఫ్ఐ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో విద్యార్థి, యువజన సమస్యలపై చేపట్టాల్సిన పోరాటాలకు కార్యాచరణ రూపొందించేందుకు సెప్టెంబర్ 6, 7 తేదీల్లో కొండాపూర్‌లో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ఎం. శ్రీకాంత్, నవీన్, కృష్ణ, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



సంగారెడ్డి ప్రతినిధి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదాశివపేట కాంగ్రెస్ పార్టీ మరియు మున్సిపాలిటీ వ్యవహారాల ఇంచార్జ్ తోపాజి అనంత కిషన్ గారు రావడం జరిగింది కార్యకర్తలు నాయకులు దిశా నిర్దేశం చేయడం జరిగింది సీఎం ప్రోగ్రాం సక్సెస్ కావడం పై హర్షం వ్యక్తం చేయడం జరిగింది కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి వారితో మాట్లాడడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున సదాశివపేట డెవలప్మెంట్ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మరియు కార్యకర్తల ఇబ్బందిని జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జఀజ చైర్మన్ రామ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి బ్లాక్ ప్రెసిడెంట్ సిద్దన్న పట్టణ అధ్యక్షులు నాగరాజు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ప్రదీప్ గారు మరియు మాజీ వైస్ చైర్మన్ విశ్వనాథం బీసీ స్టేట్ డైరెక్టర్ పట్నం సుభాష్ జిల్లా జనరల్ సెక్రటరీ అరుణ్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## రైల్వే కోడూరులో కిసాన్ మేళా.

రైల్వే కోడూరు ఆగస్టు 22 : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయ




ప్రాంగణంలో ఆత్మ నిధుల సహకారంతో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ ఎన్ఎఫ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, రైల్వే కోడూరు డివిజన్‌కు చెందిన ఏడిఏ లు, ఏఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు వివిధ శాఖలు మరియు సంస్థల సేవలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించారు. ఉద్యానవన, సూక్ష్మ సాగునీటి, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ శాఖలు, కోరమాండల్, క్రాప్‌నోసిస్ తదితర సంస్థల ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఏపీ సీఎన్ఎఫ్ వీల్ ను ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఆధారిత ఇన్‌పుట్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో అమలు చేసి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్యార్డ్ చైర్మన్ పగడాల వరలక్ష్మి, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాంశెట్టి నాగేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, సింగరాజు రవి కుమార్ రాజు రైల్వే కోడూరు ఏడిఏ ఎస్.మణి, రైల్వే కోడూరు ఎంఏఓ పి.సందీప్, ఓబులవారిపల్లి ఎంఏఓ పి.మల్లికా, చిట్వేల్ ఎంఏఓ జి. సుధాకర్, పుల్లంపేట ఎంఏఓ ప్రవీణ్, పెనగలూరు ఎంఏఓ ఎస్.ప్రవీణ్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ భాస్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ సురేష్ రాజు, వెటర్నరీ ఆఫీసర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి పై సమగ్ర విచారణ జరిపించాలి.

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సూపర్డెంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్..**

సంగారెడ్డి ప్రతినిధి సదాశివపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న విషయాలపై




సమగ్ర విచారణ జరిపించాలని, బాత్రూంలో చనిపోయిన పాప విషయంలో అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విదులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సుపరిండెంట్ పైన చర్యలు తీసుకోవాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న డి సి హెచ్ ఎస్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న విషయాలపైన సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చనిపోయిన పాప బాత్రూంలో దొరకడం అంటే ఎంత నిర్లక్ష్యంగా ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తున్నారు అర్థం అవుతుంది అన్నారు. ఆస్పత్రి సూపరిండెంట్ విధుల పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు, సరిగా ఏ ఒక్క రోజు కూడా విధులకు హాజరు కావడం లేదు అన్నారు. సూపరిండెంట్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సూపర్డెంట్ పైన చర్యలు తీసుకోవాలని అయినా కోరారు. చనిపోయిన పాప బాత్రూంలో ఉండటం ప్రజలు చాలా భయంతోనులకు గురి అవుతున్నారు. సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి పైన సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. ఈ వినపత్రం సమర్పించిన వారిలో సిపిఎం నాయకులు అనిల్ చంద్రయ్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ మాతమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తా : రామిరెడ్డి ధ్వజారెడ్డి.



రైల్వే కోడూరు ఆగస్టు 22 రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన అరుంధతివాడ గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ సభ్యులు రామిరెడ్డి ద్వజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాతమ్మ తల్లి ఆలయ నిర్మాణం గూర్చి ద్వాజ రెడ్డి సహకారం కోరారు. ఈ మేరకు గ్రామస్థుల అభ్యర్థనను సానుకూలంగా స్పందించిన అయన మాతమ్మ తల్లి ఆలయానికి తన వంతు సహకారం తప్పకుండా తొడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థుల ఐక్యత, భక్తిశ్రద్ధలు మరియు ఆలయ అభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తిని ఈ సందర్బంగా రామిరెడ్డి ద్వాజ రెడ్డి అభినందించారు.

## ఎర్రబెల్లి స్వర్ణకు రాజభద్రయ్య శుభాకాంక్షలు

హసన్ పర్తి మండలం ఆగస్ట్ 22 హసన్ పర్తి:తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి



స్వర్ణ కు టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రాజభద్రయ్య హనుమకొండలోని ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో స్వర్ణ జన్మదినం సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి,స్వర్ణ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ...ఎర్రబెల్లి స్వర్ణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సి విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకులు రమేష్, దేవేందర్, విష్ణు,శివ ,కిరణ్ సాయి, కొండల్ రెడ్డి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ సిఎస్ఈ విభాగం
## అసిస్టెంట్ ప్రొఫెసర్ రావుల రాజేష్ కు డాక్టరేట్



హసన్ పర్తి మండలం ఆగస్టు 22 వరంగల్లోని కాకతీయ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కిట్స్ డబ్ల్యూ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సిఎస్ఈవిభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న రావుల రాజేష్‌కు,ఎడ్జ్ కంప్యూటింగ్, వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లు, అడాప్టివ్ రూటింగ్ మరియు లైట్‌వెయిట్ సెక్యూరిటీ' అంశాలపై చేసిన పరిశోధనకు గాను అస్సాం రాష్ట్రం లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిల్చార్ ద్వారా డాక్టరేట్ పీహెచ్ డి డిగ్రీ ప్రదానం చేసినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సగర్వంగా తెలిపారు శనివారం విడుదల చేసిన ప్రెస్ నోట్ లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, రావుల రాజేష్ తన పీహెచ్ డి థీసిస్ ను ఇంటలిజెంట్ ఎనర్జీ-ఎఫిషియెంట్ హ్యాండ్ సెక్యూరిటీ రూటింగ్ ప్రోటోకాల్స్ ఫర్ నెక్స్ట్ జనరేషన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్ అనే



శీర్షికతో సమర్పించినట్లు తెలిపారు. ఆయన తన పరిశోధనను నిట్ సిల్చార్ సాంకేతిక విద్యాలయం కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ రిపోన్ పాట్‌గిరి సూపర్‌వైజర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డోలెంద్రో సింగ్ కో-సూపర్‌వైజర్ ల సంయుక్త పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఆయన చేసిన డాక్టరల్ పరిశోధనలో భాగంగా, తదుపరి తరం వైర్‌లెస్ మరియు ఎడ్జ్-ఎనేబుల్డ్ నెట్‌వర్క్‌లలో శక్తి సామర్థ్య కమ్యూనికేషన్, ఇంటెలిజెంట్ రూటింగ్, భద్రత మరియు వనరుల ఆప్టిమైజేషన్ రంగాలకు ఆయన చేసిన గణనీయమైన కృషిని ప్రముఖంగా ప్రస్తావించారు. వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లు, ఎడ్జ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రూటింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలకు గణనీయంగా దోహదతుంది. ఆయన ప్రతిష్టాత్మక జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్ మరియు కాన్ఫరెన్స్‌లలో పరిశోధనా పత్రాలను కూడా ప్రచురించారు అని ఆయన హైలైట్ చేశారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ, వి.సతీష్ కుమార్ ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు, అలాగే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఎడ్జ్ కంప్యూటింగ్, వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లు రంగంలో సమాజానికి ఉపయోగపడే, అన్వయించదగిన పరిశోధన నిర్వహించినందుకు రావుల రాజేష్ ను సిఎస్ఈ విభాగంకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అదేవిధంగా సిఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నిరంజన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ ఁ పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి,నిట్ సిల్చార్ విద్యాలయం ద్వారా పీహెచ్డీ డిగ్రీ పొందిన సందర్భంగా రావుల రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపి,మిఠాయిలు పంచుకున్నారు.

## వర్షాలు కురవాలని
## వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు




గాంధారి మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని గౌరవరం గ్రామంలో వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని గౌరారం గ్రామంలో వందల సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గ్రామంలోని వీర హనుమాన్ మందిరం లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అక్కడి నుంచి పూలదండను గుర్రంపై ఉంచి గ్రామంలోని శ్రీరామ అంజనేయస్వామి మందిరం వరకు గుర్రంను తీసుకువచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్టి సువర్ణ అనిల్ కుమార్, ఉప సర్పంచ్ గాజుల కృష్ణమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు..!!

ఆర్కాతల అభివృద్దే నాలక్ష్యం..!!

గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు.



ఆగస్టు 22 వికారాబాద్ జిల్లా ప్రతినిధి.ఆర్కాతల గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి గ్రామ సర్పంచ్ మరో ముందడుగు వేశారు. గతంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీరు సుమారు వంద కుటుంబాలకు సక్రమంగా అందకపోవడంతో, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కొత్త పైపులైన్ ఏర్పాటు చేశారు.గ్రామంలోని నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో సుమారు 200 మీటర్ల మేర కొత్త పైపులైన్ ఏర్పాటు చేసినట్లు ఆర్కాతల గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు తెలిపారు. దీంతో ఇప్పటివరకు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న సుమారు వంద కుటుంబాలకు నీటి సరఫరా మెరుగుపడనుందని పేర్కొన్నారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. మంచినీటి సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు."""

## ఎల్లకొండలో మహిళా భవన నిర్మాణ పనులకు శ్రీకారం.



ఆగస్టు 22 వికారాబాద్ జిల్లా ప్రతినిధి.నవాబుపేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మహిళా భవన నిర్మాణ పనులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళల సౌకర్యం, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా నిర్మిస్తున్న మహిళా భవన స్లాబ్ నిర్మాణ పనులను నవాబుపేట్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు కొండల్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధిలో మహిళా భవనం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, విలేజ్ సెక్రటరీ వెంకటయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి శివ, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా..?

## నాణ్యత ప్రమాణాలు గాలికి.. పురుగులతో అన్నం వడ్డింపు..!!

భవాని టిఫిన్ సెంటర్‌లో పురుగులు పడిన అన్నం..!!





ఆగస్టు 22 :వికారాబాద్ జిల్లా.ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాల్సిన హోటల్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వినియోగదారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అలాంటి ఘటనగా నవాబుపేట్ మండల కేంద్రంలోని జై భవాని టిఫిన్ సెంటర్‌లో పురుగులు పడిన అన్నాన్ని వినియోగదారులకు వడ్డించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హోటల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నవాబుపేట్ మండల కేంద్రంలోని జై భవాని టిఫిన్ సెంటర్ హోటల్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వినియోగదారులకు పురుగులు పడిన అన్నాన్ని వడ్డిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హోటల్‌లో ఆహార పదార్థాల నాణ్యతపై నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి ఉన్నప్పటికీ, అన్నంలో పురుగులు కనిపించడం పట్ల వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.మండల కేంద్రంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. జై భవాని టిఫిన్ సెంటర్‌లో కూడా సంబంధిత అధికారులు తనిఖీ చేసి, ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాల భద్రతకు రక్షణ నేత్రం..!!

ఆరు గ్రామాలలో 106 సీసిటీవీ కెమెరాలు.. పోలీస్ స్టేషన్ నుంచే పర్యవేక్షణ.

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.



ఆగస్టు 22 :వికారాబాద్ జిల్లా ప్రతినిధి.గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమంలో భాగంగా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 110 సీసీటీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శనివారం ప్రారంభించారు.ఆరు గ్రామాల్లో 110 కెమెరాలునవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యావపూర్‌లో 24, నవాబ్‌పేట్‌లో 16, గొల్లగూడలో 12, పులుమామిడిలో 14, కొజ్జావనం పల్లిలో 16, ముబారక్‌పూర్‌లో 28 చొప్పున మొత్తం 110 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేశారు. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రధాన ప్రాంతాలు, రహదారులు, కూడళ్లలో జరిగే కార్యకలాపాలను పోలీస్ స్టేషన్ నుంచే నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఏర్పడింది.నేరాల నియంత్రణకు సీసీటీవీలు కీలకంఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ 'వికారాబాద్ రక్షణ నేత్రం' ద్వారా జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో సీసీటీవీ నిఘా వ్యవస్థను మరింత విస్తరిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు నేరాలు జరిగిన అనంతరం నిందితులను గుర్తించడం, వారి కదలికలను పసిగట్టడం, నేర పరిశోధనలో కీలక ఆధారాలను సేకరించడంలో సీసీటీవీలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గ్రామాల్లో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను గుర్తించడం, శాంతిభద్రతలను పర్యవేక్షించడం, రోడ్డు భద్రతను మెరుగుపరచడం, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. గ్రామాల భద్రత కోసం సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటులో ప్రజలు భాగస్వాములు కావాలని, పోలీసులకు సహకరించాలని సూచించారు.షటిల్ కోర్టు, ప్రహరీ గోడ ప్రారంభంనవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టు, ప్రహరీ గోడను కూడా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, విధుల్లో ఒత్తిడితో పనిచేసే సిబ్బంది శారీరక,



మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు క్రీడా సదుపాయాలు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. సిబ్బంది క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని సూచించారు.సీసీటీవీ కెమెరాలు, ప్రహరీ గోడ, షటిల్ కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలను ఎస్పీ అభినందించారు. ప్రజల సహకారంతో సీసీటీవీ నిఘా వ్యవస్థను మరింత విస్తరించి "సురక్షిత వికారాబాద్" నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, నవాబ్‌పేట్ ఎస్ఐ గిరి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు అలవర్చుకోవాలి...

చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..




చిగురుమామిడి/ర:ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని డిఐఈఓ సత్య వర్ధన్ రావు,సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ లు పిలుపునిచ్చారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు శనివారం ఫ్రెషర్స్ డే (నూతన విద్యార్థుల స్వాగతోత్సవం) వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఆకవరపు భవాని,డీఐఈఓ సత్యవర్ధన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న అత్యాధునిక సదుపాయాలను, కాలేజీ




సాధిస్తున్న ప్రగతిని వివరించారు.విద్యార్థులు క్రమశిక్షణతో,కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తమ వంతు అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.వేడుకల్లో భాగంగా సీనియర్ విద్యార్థులు నూతనంగా చేరిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులంతా ఉత్సాహంగా కేరింతలు కొడుతూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు సత్యనారాయణ,మహేందర్ కుమార్,రాజేశ్వర్ రావు,కుమార్,అధ్యాపకులు జనార్ధన్,ఇల్లందుల సంపత్ కుమార్, రవికుమార్,గోవర్ధన్, మహేందర్, చంద్రశేఖర్, కృష్ణమోహన్, అనిత, స్వరూప, మమత, కవిత, వాలీ పాషా, తిరుపతి,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిలాద్.ఉన్.నబీ శాంతియుత ర్యాలీ అనుమతికై వినతిపత్రం



నందలూరు, ఆగస్టు 22.పవిత్రమైన మిలాద్ ఉన్ నబీ పండగను పురస్కరించుకుని నందలూరులో శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించేందుకు ముస్లిం సోదరులు శనివారం స్థానిక ఎస్ ఐ కు వినతిపత్రం సమర్పించారు. నందలూరు పంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ సయ్యద్ మాగ్దూమ్ షా వల్లి దర్గా నుండి ప్రారంభమై,నాగిరెడ్డిపల్లి పంచాయతీలోని హజరత్ ఖాదర్ షావలి దర్గా వరకు ఈ శాంతియుత ర్యాలీ సాగనుంది. పండుగ వాతావరణంలో, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ప్రజలకు ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ర్యాలీ నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుండి తగిన అనుమతులు, సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు. ఆదివారం సాయంత్రం సయ్యద్ మగ్దుమ్ షావలి దర్గా పీఠాధిపతుల స్వగృహంలో నిర్వహించే 'అసరే ముబారక్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఎస్.ఐ ని ఆహ్వానించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎస్ ఐ విధి నిర్వహణతో పాటు కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు.ఈకార్యక్రమంలో దర్గా చిన్న గురువులయ్య సయ్యద్ హైదరసాహెబ్, సయ్యద్ అమీర్,షేక్ మహబూబ్ బాషా,పఠాన్ కరీముల్లా ఖాన్,పఠాన్ మహర్ ఖాన్, సయ్యద్ ఇబ్దాల్, సయ్యద్ జుల్ఫికర్,ఆదినారాయణ,షేక్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



నందలూరు, ఆగస్టు22.మండలంలోని బస్టాండు కూడలి సమీపంలో కడప- రేణిగుంట జాతీయ రహదారి నందు శనివారం సాయంత్రం ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన వాహనదారులు తో మాట్లాడుతూ హెల్మెట్ ,లైసెన్స్,తప్పనిసరి అని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా ఇచ్చినచో తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే జరగబోయే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు అలాగే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## యాజమాన్యం తీరుపై విద్యార్థుల ఆగ్రహం..

## ఎమ్మెల్యేను ఆశ్రయించిన విద్యార్థులు, తల్లిదండ్రులు



సంగారెడ్డి ప్రతినిధి విద్యాసంస్థ యాజమాన్యం తమకు అన్యాయం చేస్తోందంటూ పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను ఆశ్రయించారు. విద్యార్థులను వీసీ=లో చేర్పించే సమయంలో యాజమాన్యం చెప్పిన విధంగానే ఫీజు చెల్లించి అడ్మిషన్లు తీసుకున్నామని తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వివరించారు.అయితే నెల రోజుల పాటు తరగతులు నిర్వహించిన అనంతరం తమ విద్యార్థుల సర్టిఫికెట్లు ఫేక్ అని యాజమాన్యం పేర్కొంటోందని వారు ఆరోపించారు. ఈ విషయంపై విద్యార్థులు యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బందితో బయటకు పంపించారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.తాజాగా విద్యార్థులు తిరిగి విద్యాసంస్థలో కొనసాగాలంటే మరో రూ.2 లక్షల ఫీజు చెల్లించాల్సిందేనని, లేదంటే విద్యాసంస్థలోకి అనుమతించబోమని యాజమాన్యం చెబుతోందని తల్లిదండ్రులు ఆరోపించారు. అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజు వివరాలను తెలుసుకుని, యాజమాన్యం సూచించిన విధంగానే ఫీజు చెల్లించిన తర్వాత మళ్లీ రూ.2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంలో తమ పిల్లల చదువుకు నష్టం కలగకుండా న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు.వారి సమస్యను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెంటనే వీసీ= యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడారు.



ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు అన్యాయం జరగకూడదని, వారి విద్యకు ఆటంకం కలగకుండా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు సోమవారం వీసీ= యాజమాన్యం తనను కలవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యను పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా కల్పించారు.

## ఒక్క ఫోటో వేయి పదాల భావాన్ని తెలియజేస్తుంది:

## డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి ప్రతినిధి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో ఫోటో జర్నలిస్ట్ ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతిథులు ఫోటో జర్నలిస్టులందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఒక ఫోటోను చూడగానే దానికి సంబంధించిన జ్ఞాపకాలు మనసులో మెదులుతాయని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నో ఛాయాచిత్రాలను ఎండనక, వాననక నిరంతరం వృత్తి పట్ల అంకితభావంతో ఫోటో జర్నలిస్టులు చిత్రీకరిస్తున్నారని, సమాజ సేవలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఫోటో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, తనకు ఫోటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. చిన్నతనంలో రీల్ కెమెరాలతో ఫోటోలు తీసి, అనంతరం ఫోటో ల్యాబ్‌కు వెళ్లి వాటిని ప్రింట్ చేయించుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. జీవితంలో కొన్ని ఛాయాచిత్రాలు ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని, అవి మరింత స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు.ఒకే ఫోటోను ఒక్కొక్కరు ఒక్కో విధంగా అర్థం చేసుకుంటారని, ఒక్క ఛాయాచిత్రం ద్వారా ప్రజల్లోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ కదలిక తీసుకురాగల సందర్భాలు ఎన్నో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. నేటి కాలంలో వార్తాపత్రికల్లో ఫోటోకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక వార్తను చదివే ముందు చాలామంది ముందుగా ఫోటోను చూసి ఆ వార్త ప్రాధాన్యతను అంచనా వేస్తున్నారని అన్నారు. అనేక భావాలు, విషయాలను ఒక్క ఛాయాచిత్రం ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు.ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన విధంగా ఫోటోలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఫోటో జర్నలిస్టులు ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి అంశాలను కూడా తమ కెమెరాల్లో బంధించాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని ఛాయాచిత్రాల ద్వారా అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లోని ఫోటోలను చూస్తుంటే గతంలో జరిగిన అనేక సంఘటనలు కళ్లముందు ఫ్లాష్‌బ్యాక్‌లా కనిపించాయని అన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన ఫోటోలు ప్రదర్శనలో ఉన్నాయని, వెయ్యి పదాలు చెప్పలేని విషయాన్ని ఒక్క ఫోటో ఎంతో సులభంగా అర్థమయ్యేలా చెబుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను కొనసాగించాలని సూచించారు.అనంతరం అతిథుల చేతుల మీదుగా ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను అతిథులు, జర్నలిస్టులు, విద్యార్థులు తిలకించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, కౌన్సిలర్ జగన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, టి జి ఓ జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్,జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్, కార్యదర్శి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ మురళీ, ఫోటో జర్నలిస్టులు పవన్, సాయి చంద్, కృష్ణ, సతీష్, సంతోష్, కృష్ణ, హరి, రాజ్ కుమార్, చిరంజీవి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారంలో

## పోలీస్ అసోసియేషన్ కీలక పాత్ర -- జిల్లా ఎస్పీ




సంగారెడ్డి ప్రతినిధి సంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా పూర్తయిన పోలీస్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ. జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హెడ్ కానిస్టేబుల్ ఎ. జనార్ధన్ ఏకగ్రీవ ఎన్నిక -- ఉపాధ్యక్షులుగా ఇన్‌స్పెక్టర్ బి. రమేష్, ఎస్ఐ బి. నాగలక్ష్మి జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్ అసోసియేషన్ అవసరం ఎంతగానో ఉందని, పోలీస్ సిబ్బంది సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పోలీస్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా



ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ అవసరం లేకుండా పోలీస్ సిబ్బంది పరస్పర సమన్వయం, సహకారంతో ఏకగ్రీవంగా పోలీస్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారిగా సమన్వయం చేసిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డితో పాటు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎ. జనార్ధన్, హెడ్ కానిస్టేబుల్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బి. రమేష్, ఇన్‌స్పెక్టర్, బి. నాగలక్ష్మి, ఎస్ఐ మరియు ఇతర నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు.అధికారం ఎంత గొప్పదో, దానితో వచ్చే బాధ్యత కూడా అంతే గొప్పది. పదవి బాధ్యతను మరింత పెంచుతుందిని ఎస్పీ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ జిల్లా పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారం, వారి హక్కులు మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో నూతన కార్యవర్గం చురుకైన పాత్ర పోషించాలని ఎస్పీ ఆకాంక్షించారు.ల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు: . జనార్ధన్, హెడ్ కానిస్టేబుల్ -- జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. రమేష్, ఇన్‌స్పెక్టర్ -- ఉపాధ్యక్షుడుబి. నాగలక్ష్మి, ఎస్ఐ -- ఉపాధ్యక్షురాలురాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ -- ప్రధాన కార్యదర్శిఎం. రాజారామ్, హెడ్ కానిస్టేబుల్ -- సంయుక్త కార్యదర్శి జి. సంతోష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ -- ఆర్గనైజింగ్ సెక్రటరీకూన రమేష్, హెడ్ కానిస్టేబుల్ -- ట్రెజరంఅబ్దుల్ కరీమ్, హెడ్ కానిస్టేబుల్ -- కార్యవర్గ సభ్యుడు టి. వెంకటేశం, హెడ్ కానిస్టేబుల్ -- కార్యవర్గ సభ్యుడ్ను పి. అరుణ కుమారి, కానిస్టేబుల్ -- కార్యవర్గ సభ్యురాలు అంగోథ్ రమేష్, కానిస్టేబుల్ -- కార్యవర్గ సభ్యుడుముజామిల్, కానిస్టేబుల్ -- కార్యవర్గ సభ్యుడుజి. శ్రీనివాస్, కానిస్టేబుల్ -- కార్యవర్గ సభ్యుడుఇతర సభ్యులు:




వినయ్ కుమార్, ఎస్ఐ; కోటేశ్వర్ రావు, ఎస్ఐ; ఎం.డి. గౌసొద్దీన్, ఏఎస్ఐ; షాబొద్దీన్, ఏఎస్ఐ; గోపాల్; శ్రీనివాస్; శేఖర్; రామ్ దాస్; జగన్నాథం; అతిక్ అహ్మద్; శ్రీనివాస్; సికిందర్; కె. గోపాల్; పాండురంగం; అలన్; పి. విఠల్; కె. స్వరూప; గీత.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ సురేందర్ రెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న వరంగల్ జాతీయ సదస్సును విజయవంతం చేయండి: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పిలుపు



మానకొండూర్, ప్రతినిధి,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, వచ్చే సెప్టెంబర్ 9వ తేదీన వరంగల్‌లో జరగబోయే ఎమ్మార్పీఎస్ , ఎమ్ఎస్పీ నూతన మండల కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సదస్సును విజయవంతం చేయడంలో భాగంగా శనివారం కొత్తపల్లి హవేలి మండల ఇన్‌ఛార్జ్ దండు అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్ఎస్పీ నూతన మండల కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మందరాజు మాదిగ, జాతీయ సీనియర్ నాయకులు రుద్రవరపు రామచందర్ మాదిగలు హాజరై, నూతన కమిటీని ప్రకటించారు.ఎమ్ఎస్పీ కొత్తపల్లి హవేలి నూతన మండల కమిటీ వివరాలు:మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ మాదిగ,అధికార ప్రతినిధి మేక అశోక్ మాదిగ,ప్రధాన కార్యదర్శి లంక రవి మాదిగఉపాధ్యక్షులు దేవుని నర్సింగరావు మాదిగ, కాదశి ప్రశాంత్ మాదిగ,కోశాధికారి లింగాల శివ చరణ్ మాదిగ,ఈ కార్యక్రమంలో ఎమ్ఎమ్ఎస్ కరీంనగర్ జిల్లా రూరల్ మండల్ ఇన్‌ఛార్జ్ దండు వరలక్ష్మి మాదిగ, గాలి వెంకటస్వామి మాదిగ, జేరిపోతుల మల్లేశం మాదిగ, గుడిపాక స్వామి మాదిగ, కవంపల్లి నారాయణ మాదిగ, జేరుపోతుల మధు మాదిగ, కొమ్ము రామసాయం మాదిగ, జేరిపోతుల సుదర్శన్ మాదిగ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కణేకల్లు పర్యటనపై రూట్ పరిశీలన



కళ్యణదుర్గం ఆ గోవిందు ఆగస్టు 22బొమ్మనహాళ్ళకణేకల్లు క్రాస్‌లో ఈ నెల 25న 300 మెగావాట్ల పవన విద్యుత్తు ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఇటు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎస్పీ జగదీశ్ శుక్రవారం రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. 25వ తేదీ ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో కర్ణాటకలోని తోరణగల్లు వద్ద ఉన్న జిందాల్ కర్మాగార హెలిపాడ్‌లో దిగుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బళ్లారి, బొమ్మనహాళ్ మీదుగా కణేకల్లు క్రాస్‌కు చేరుకోవాలని మొదట రూట్ మ్యాప్ వేశారు. బొమ్మనహాళ్‌లో రోడ్డుషో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే బళ్లారి నుంచి ఎత్తిన బూదేహాళ్ వరకు కర్ణాటకలో ప్రధాన రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బొమ్మనహాళ్‌లోనూ హెచ్‌సీఎల్ కార్యాలయం ముందు సిమెంట రోడ్డు పనులు చేస్తున్నారు. బళ్లారి నుంచి కణేకల్లు క్రాస్ వరకు అడుగడుగునా ఆటంకాలు ఉన్నందున ప్రయాణం ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. దీంతో రూట్ మార్చేందుకు చర్యలు చేపడతారు. జిందాల్ నుంచి నేరుగా హోస్పే? హైవేలో బళ్లారికి వచ్చి అక్కడి నుంచి ఓబులాపురం చెక్ పోస్టు మీదుగా సోమలాపురం, రాయదుర్గం పట్టణం నుంచి కణేకల్లు క్రాస్‌కు అనుకూలమైనదని అధికారులు సర్వే చేసి రూట్ మ్యాప్ పంపేందుకు సిద్ధం చేశారు. డి.హీరేహాళ్ మండలం ఓబులాపురం చెక్ పోస్టు వద్ద మంత్రి నారాలోకేష్‌కు ప్రజలు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లను కూడా పరిశీలించారు. రూటు పరిశీలనలో కల్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, గ్రామీణ సీఐ వెంకటరమణ, ఎస్సైలు నబీరసూల్, నాగమధు, తెదేపా నాయకులు కొత్తపల్లి మల్లిర్జున, పయ్యావుల అనిల్, మండల కన్వీనర్ మల్లన్న, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## పెనుకొండ మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో తీవ్ర అలసత్వం: గంటల తరబడి క్యూలైన్లలో వృద్ధులు,మహిళలు,



ఎనుకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో జరుగుతున్న ఓటర్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో తీవ్ర అలసత్వం నడుస్తోందని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటర్ జాబితా పరిశీలన, ధృవీకరణ నిమిత్తం మున్సిపల్ కమిషనర్‌ను కలవడానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది.ఈ ప్రక్రియ కోసం కార్యాలయానికి వస్తున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కమిషనర్ ఛాంబర్ దగ్గరకు వెళ్లేందుకు వృద్ధులు , మహిళలు, పురుషులు అందరినీ ఒకే లైన్లో నిలబెట్టడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ ప్రక్రియ కోసం గంటల కొద్దీ నిలబడలేక వృద్ధులు, మహిళలు అల్లాడిపోతున్నారు. ప్రత్యేక క్యూలైన్లు గానీ, కూర్చోవడానికి కనీస కుర్చీల ఏర్పాటు గానీ చేయకపోవడం మున్సిపల్ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.ఓటర్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, వృద్ధులు మరియు మహిళలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.



## నిర్మించారు... ప్రారంభాన్ని మరిచారు!

## రూ.6 లక్షల ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 22ఆరు నెలలు గడిచినా ప్రారంభానికి నోచని వైనంప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, మహిళల తీవ్ర ఇబ్బందులు'ప్రారంభించండి మహాప్రభూ' అంటూ మహిళల ఆవేదననియోజకవర్గ కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలుప్రజల అవసరాల కోసం ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను నిర్మించారు.కానీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మాత్రం మరిచిపోయారు! నిర్మాణం పూర్తయి సుమారు ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ ప్రారంభించకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నియోజకవర్గ కేంద్రమైన కళ్యాణదుర్గం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సుమారు రూ.6 లక్షల ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ భవనం పనులు పూర్తయినప్పటికీ తాళాలు మాత్రం తెరుచుకోవడం లేదు.తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కోర్టు, సబ్‌జైలు, ట్రెజరీ, టౌన్ పోలీస్‌స్టేషన్, సీఐ కార్యాలయం సహా పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. వివిధ ప్రభుత్వ పనుల నిమిత్తం ప్రతిరోజూ నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి వస్తుంటారు. మహిళలు, వృద్ధులు, ఇతర ప్రజలు గంటల తరబడి కార్యాలయాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటోంది.అయితే ఈ ప్రాంతంలో సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను ఆరు నెలలుగా ప్రారంభించకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రజాధనం వెచ్చించి నిర్మించిన భవనం ప్రజలకు ఉపయోగపడకపోతే దాని ప్రయోజనం ఏమిటని స్థానికులు నిలదీస్తున్నారు. నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూతపడి ఉన్న కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మహిళలు, ప్రజలు కోరుతున్నారు."ప్రారంభించండి మహాప్రభూ. మా ఇబ్బందులు తీర్చండి!"అంటూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే మహిళలు అధికారులను వేడుకుంటున్నారు.

## పెళ్లి కుమార్తెను ఆశీర్వదించిన దేవినేని ధర్మతేజ



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 22 అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం కనకూరు గ్రామానికి చెందిన నాగరాజు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అమిలినేని సూచనలతో గ్రామానికి వెళ్లి పెళ్లికూతురు వేడుకలో స్థానిక నాయకులతో కలసి పాల్గొని వధువును ఆశీర్వదించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ.

## సమస్యల పరిష్కారానికి శంఖారావం.
## దళితుల వాడల్లో సమస్యలను,
## స్మశాన సమస్యలను పరిష్కరించే వారిని ఎన్నికల్లో ఎన్నుకోవాలి.



కౌతాళం మండలంలో దళితుల సమస్యల మీద రెండవ రోజు మోటర్ బైక్ ర్యాలీ కరణి గ్రామం నుంచి ప్రారంభించడం అయినది. కరణి నుంచి మల్లన్న హట్టి, చిరుతపల్లి, సులేకేరి ,బంటకుంట గ్రామాలలో దళిత వాడలలో ప్రచారం నిర్వహిస్తూ ఈనెల 24వ తేదీ జరుగు శంఖారావమును జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు చిన్న మారయ్య , రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న అన్నారు.మండలంలో చాలా గ్రామాల్లో దళితుల ఆయా వార్డులను నందు మౌలిక సదుపాయాలకు నోచుకోలేక ఉన్నారని ముఖ్యంగా స్మశాన సమస్య చాలా తీవ్రంగా ఉ న ్న ది తాగునీరు,మరుగుదొడ్లు,పింఛన్లు కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితుల సమస్యల పరిష్కారం కొరకు ఎవరు కృషి చేస్తారో అలాంటి నాయకులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నుకోవాలని పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాగరాజు, తాయప్ప, వీరేష్, హనుమంతు, అయ్యప్ప, అయ్యమ్మ, లక్ష్మి,నాగేంద్రమ్మ , అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలి: ఎల్ జె పి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్



సత్తెనపల్లి పురపాలక సంఘం ఏర్పడి దాదాపు నాలుగు దశాబ్దాలైనా నేటికీ మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీ సామాజిక వర్గానికి దక్కకపోవడం బాధాకరమని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పార్టీ జిల్లా కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. జనాభా నిష్పత్తి, రిజర్వేషన్ నిబంధనలు, రొటేషన్ విధానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈసారైనా సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని ఎస్సీ వర్గానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవి గతంలో వెలుగూరి విజయ్ కుమార్ (ఆర్య వైశ్య), కొడాలి ఉమాదేవి (కమ్మ), కొల్లిపర కాశీ విశ్వనాథం (ఆర్య వైశ్య), గంటా సరస్వతి (యాదవ), యెల్లినేడి రామస్వామి (కమ్మ), చలంచర్ల లక్ష్మీ తులసి (ఆర్య వైశ్య) తదితర సామాజిక వర్గాలకు చెందిన వారు చేపట్టారని తెలిపారు. కొందరికి రెండు సార్లు, మరికొందరి సామాజిక వర్గానికి మూడు పర్యాయాలు అవకాశం వచ్చినప్పటికీ.. ఎస్సీ సామాజిక వర్గానికి మాత్రం ఇప్పటివరకు ఒక్కసారి కూడా అవకాశం దక్కలేదని వివరించారు.రాజ్యాంగమే రిజర్వేషన్‌కు మార్గదర్శకం భారత రాజ్యాంగంలోని 74వ సవరణ ద్వారా చేర్చిన ఆర్టికల్ 243–టి ప్రకారం మున్సిపాలిటీల్లో ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా సీట్ల రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుందని విజయ్ కుమార్ తెలిపారు. అలాగే చైర్‌పర్సన్ పదవుల విషయంలో రాష్ట్ర చట్టాల ప్రకారం రిజర్వేషన్, రొటేషన్ విధానం అమలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీస్ చట్టంలోని సెక్షన్ 24 ప్రకారం రాష్ట్రంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్ కల్పించి, ఆ పదవులను వివిధ మున్సిపాలిటీలకు రొటేషన్ పద్ధతిలో కేటాయించే నిబంధన ఉందని ఆయన వివరించారు. రిజర్వేషన్ అనేది ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే అంశం కాదనీ అది రాజ్యాంగం, చట్టాలు నిర్దేశించిన సామాజిక న్యాయ విధానం అని అని ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ లెక్కలు, గతంలో జరిగిన కేటాయింపులు, రొటేషన్ విధానాన్ని పారదర్శకంగా పరిశీలించి సత్తెనపల్లికి ఎస్సీ రిజర్వేషన్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని ఆయన సూచించారు.దశాబ్దాలుగా రాజకీయ ప్రాతినిధ్యానికి దూరం ఉన్నారని ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా దళిత వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మాత్రమే సామాజిక న్యాయం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. సత్తెనపల్లి పురపాలక సంఘంలో గతంలో ఏ సామాజిక వర్గాలకు ఎన్ని పర్యాయాలు చైర్మన్ పదవి దక్కింది ఎస్సీ వర్గానికి ఎందుకు అవకాశం రాలేదు ప్రస్తుతం అమలులో ఉన్న రిజర్వేషన్ రొటేషన్‌లో సత్తెనపల్లి స్థానం ఏమిటి అనే అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాలని కోరారు.ఈసారి సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీలకు దక్కేలా ప్రభుత్వం న్యాయం చేయాలి. రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి. లేనిపక్షంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, మేధావులతో చర్చించి ప్రజాస్వామ్య పద్ధతిలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాం అని జొన్నలగడ్డ విజయ్ కుమార్ హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి శంఖారావం.
## దళితుల వాడల్లో సమస్యలను,
## స్మశాన సమస్యలను పరిష్కరించే వారిని ఎన్నికల్లో ఎన్నుకోవాలి.

కౌతాళం ప్రతినిధి ఆగస్టు 22 )కౌతాళం మండలంలో దళితుల సమస్యల మీద రెండవ రోజు మోటర్ బైక్ ర్యాలీ కరణి గ్రామం నుంచి ప్రారంభించడం అయినది. కరణి నుంచి మల్లన్న హట్టి, చిరుతపల్లి, సులేకేరి ,బంటకుంట గ్రామాలలో దళిత వాడలలో ప్రచారం నిర్వహిస్తూ ఈనెల 24వ తేదీ జరుగు శంఖారావమును జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు చిన్న మారయ్య , రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న అన్నారు.మండలంలో చాలా గ్రామాల్లో దళితుల ఆయా వార్డులను నందు మౌలిక సదుపాయాలకు నోచుకోలేక ఉన్నారని ముఖ్యంగా స్మశాన సమస్య చాలా తీవ్రంగా ఉన్నది తాగునీరు,మరుగుదొడ్లు,పింఛన్లు కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితుల సమస్యల పరిష్కారం కొరకు ఎవరు కృషి చేస్తారో అలాంటి నాయకులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నుకోవాలని పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాగరాజు, తాయప్ప, వీరేష్, హనుమంతు, అయ్యప్ప, అయ్యమ్మ, లక్ష్మి,నాగేంద్రమ్మ , అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# "మీ అక్రిడేషన్ కార్డేది? జర్నలిస్టును హేళన చేసిన ఉద్యోగులపై ఆర్టీఐ అస్త్రం

### డేషన్ లేని రిపోర్టర్ ప్రభుత్వ కార్యాలయంలో వార్తలు సేకరించకూడదా? 70 అంశాలతో ఆసిఫాబాద్ జిల్లాలోని కలెక్టర్‌కు సమగ్ర సమాచారం కొరకు ఆర్టిఐ దరఖాస్తు

ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 22 కొమురం భీం ఆసిఫాబాద్: ప్రభుత్వ కార్యాలయాలకు వార్తల సేకరణ కోసం వెళ్లిన రిపోర్టర్‌ను కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు "మీ అక్రిడేషన్ కార్డేది?" అంటూ హేళనగా మాట్లాడిన ఘటనపై ఇప్పుడు సమాచార హక్కు చట్టం--2005 అస్త్రంగా మారింది. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల మంజూరు విధానం, అర్హతలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, మీడియా ప్రతినిధుల పట్ల అధికారులు వ్యవహరించాల్సిన విధానం, ప్రభుత్వ




కార్యాలయాల్లో వార్తలు సేకరించేందుకు ఉన్న నిబంధనలు తదితర అంశాలపై కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు రిపోర్టర్ సమగ్ర ఆర్టీఐ దరఖాస్తు సమర్పించారు. ఏకంగా 70 అంశాలపై పూర్తి సమాచారం, ప్రభుత్వ ఉత్తర్వులు, సర్క్యులర్లు, కమిటీ సమావేశాల ప్రొసీడింగ్స్, ధృవీకరించిన జిరాక్స్ కాపీలు ఇవ్వాలని కోరారు.2015 సంవత్సరం నుంచి 2026 ఆగస్టు వరకు జిల్లాలో స్టాఫ్ రిపోర్టర్లు, జర్నలిస్టులకు మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డుల పూర్తి జాబితా, నియోజకవర్గాలు, మండలాల వారీగా జారీ చేసిన కార్డుల వివరాలు, అక్రిడేషన్ కోసం దాఖలైన దరఖాస్తులు, వాటిపై జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీ తీసుకున్న నిర్ణయాలు, సమావేశాల ప్రొసీడింగ్స్ వంటి సమాచారాన్ని రిపోర్టర్ కోరారు. అక్రిడేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, అర్హతలు, జీవోలు, నిబంధనలకు సంబంధించిన ధృవీకరించిన కాపీలను కూడా ఇవ్వాలని కోరారు.అసలు వివాదానికి కేంద్రబిందువుగా మారిన అంశం మాత్రం అక్రిడేషన్ కార్డు లేని జర్నలిస్టులు ప్రభుత్వ కార్యాలయాల్లో వార్తలు సేకరించవచ్చా? లేదా? అన్న ప్రశ్న. అక్రిడేషన్ కార్డు లేని రిపోర్టర్లు ప్రభుత్వ కార్యాలయాల్లో వార్తలు సేకరించకూడదని, ఫొటోలు, వీడియోలు తీయకూడదని నిషేధించే ఏదైనా అధికారిక ఉత్తర్వు, ప్రభుత్వ ఆదేశం లేదా చట్టపరమైన నిబంధన ఉంటే దాని పూర్తి వివరాలు, ధృవీకరించిన కాపీలు ఇవ్వాలని దరఖాస్తులో స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల లోపల మీడియా ప్రతినిధులు చిత్రాలు లేదా వీడియోలు సేకరించడాన్ని నిరోధించే నిర్దిష్ట చట్టపరమైన సెక్షన్ ఏదైనా ఉంటే దానిని కూడా వెల్లడించాలని కోరారు.అదే సమయంలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19.1.ఎ.లోని భావ ప్రకటన స్వేచ్ఛ, ఆర్టికల్ 19.2లోని సహేతుకమైన ఆంక్షలు, ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 21లోని జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి రాజ్యాంగపరమైన అంశాలకు సంబంధించి జిల్లా యంత్రాంగం వద్ద ఉన్న అధికారిక మార్గదర్శకాలు, ఉత్తర్వులు, సర్క్యులర్ల కాపీలను కూడా రిపోర్టర్ కోరారు. అక్రిడేషన్ కార్డు లేని జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ ఉద్యోగులు, రెవెన్యూ అధికారులు ఎలా వ్యవహరించాలనే దానిపై ప్రభుత్వం నుంచి ఏమైనా సర్క్యులర్లు వచ్చాయా అనే విషయాన్ని కూడా స్పష్టం చేయాలని కోరారు.జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలు, కలెక్టరేట్‌లో మీడియా ప్రతినిధుల ప్రవేశం, సమాచార సేకరణ, ప్రెస్ మీట్లు, అధికారిక సమావేశాలకు మీడియాను ఆహ్వానించే విధానం తదితర అంశాలపై ఉన్న నిబంధనలను కూడా వెల్లడించాలని దరఖాస్తులో కోరారు. జర్నలిస్టులపై ప్రభుత్వ అధికారులు దురుసుగా ప్రవర్తించిన సందర్భాల్లో తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన సేవా నిబంధనలు, సర్క్యులర్లు ఉంటే వాటి కాపీలను ఇవ్వాలని ప్రశ్నించారు.మరో కీలక అంశంగా జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మండల రెవెన్యూ కార్యాలయాలకు దరఖాస్తును ఫార్వర్డ్ చేయాలని కోరారు. ఆ దరఖాస్తులను ఏ తేదీన, ఏ కార్యాలయానికి పంపారు, వాటి డిస్పాచ్ వివరాలు, పోస్టల్ లేదా డెలివరీ అక్నాలెడ్జ్‌మెంట్లు, సంబంధిత కార్యాలయాల నుంచి వచ్చిన స్పందనలు, తీసుకున్న చర్యల నివేదికలు తదితర రికార్డుల ధృవీకరించిన కాపీలను ఇవ్వాలని కోరడం ద్వారా దరఖాస్తు పరిధిని మండల స్థాయి వరకు విస్తరించారు.అక్రిడేషన్ కార్డుల విషయంలో పారదర్శకత ఉండాలని, కార్డు దరఖాస్తులను తిరస్కరిస్తే కారణాలను వెల్లడించే విధానం ఏమిటో తెలియజేయాలని, చిన్న, మధ్యతరహా పత్రికలు, వారపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా, వెబ్ ఛానళ్లకు సంబంధించిన అక్రిడేషన్ నిబంధనలు ఏమిటో స్పష్టం చేయాలని కోరారు. అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణ, రద్దు, సస్పెన్షన్‌కు సంబంధించిన నిబంధనలు కూడా వెల్లడించాలని అడిగారు.ఇక సమాచార హక్కు చట్టం సెక్షన్ 6.3ప్రకారం దరఖాస్తును ఇతర సంబంధిత శాఖలకు బదిలీ చేసినట్లయితే ఆ బదిలీ పత్రాల కాపీలు ఇవ్వాలని, సెక్షన్ 7.1 ప్రకారం నిర్ణీత గడువులో సమాచారం అందించే విధానం వివరించాలని కోరారు. సెక్షన్ 4.1.ఎ.4.1.సి. 4.1.డి సెక్షన్ 5.1వంటి నిబంధనలకు సంబంధించిన రికార్డులు, అధికారుల బాధ్యతలు, నిర్ణయాల కారణాలు, రికార్డుల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా కోరారు."అక్రిడేషన్ కార్డు లేదనే కారణంతో ఒక రిపోర్టర్‌ను హేళన చేసే అధికారం ప్రభుత్వ ఉద్యోగులకు ఉందా? అలాంటి ఆదేశం ఏదైనా ఉంటే చూపించాలి. లేకపోతే మీడియా ప్రతినిధులతో వ్యవహరించే అధికారిక విధానం ఏమిటో స్పష్టం చేయాలి" అనే అంశమే ఈ ఆర్టీఐ దరఖాస్తులో ప్రధానంగా నిలిచింది. కేవలం మాటలకే పరిమితం కాకుండా ప్రభుత్వ రికార్డుల ఆధారంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో 70 అంశాలను దరఖాస్తులో పొందుపరిచినట్లు తెలుస్తోంది.దరఖాస్తుదారు కోరిన సమాచారం నిర్ణీత గడువులోగా అందుతుందా? అక్రిడేషన్ కార్డు లేని రిపోర్టర్లపై ప్రభుత్వ కార్యాలయాల్లో ఏమైనా అధికారిక పరిమితులు ఉన్నాయా? జర్నలిస్టులను కార్యాలయాల్లోకి అనుమతించే విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలు ఏమిటి? 2015 నుంచి ఇప్పటి వరకు అక్రిడేషన్ జారీ ప్రక్రియ ఎలా కొనసాగింది? వంటి ప్రశ్నలకు జిల్లా యంత్రాంగం అందించే అధికారిక సమాచారం ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఒక రిపోర్టర్‌ను హేళనగా మాట్లాడిన ఘటన ఇప్పుడు జిల్లాలో జర్నలిస్టుల అక్రిడేషన్, మీడియా స్వేచ్ఛ, ప్రభుత్వ కార్యాలయాల్లో మీడియా వ్యవహారశైలిపై విస్తృత చర్చకు దారితీసే అంశంగా మారింది.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458,
PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.